RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 238 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

ఆదివారం 01, జనవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## మరోమారు కరోనా భయాలు



**చుట్టుముడుతున్న ఆర్థిక మాంద్యం**

**కొత్త ఏడాదిలోనూ పాత సమస్యలతోనే చిక్కు**

**న్యూఢిల్లీ,డిసెంబర్31(ప్రజామంటలు):** రెండేళ్లపాటు ఆర్థిక వ్యవస్థలను అతలాకుతలం చేసిన కరోనా మహమ్మారి కథ ఇక ముగిసినట్టే అనుకుంటున్న దశలో.. యేడాది చివరలో చైనాలో దాని విశ్వరూపం మొదలైంది. కొత్తసంవత్సరంలో మిగతా... 2లో

## జోడోయాత్రను ఆపేందుకు కుట్రలు

**బిజెపి చిల్లర రాజకీయాలు చేస్తోంది**

**కేంద్రమంత్రి లేఖపై మండిపడ్డ రాహుల్**

**బిజెపికి వ్యతిరేకంగా విపక్షాలు కలసి రావాలని పిలుపు**

**న్యూఢిల్లీ,డిసెంబర్31(ప్రజామంటలు):** తనజోడో యాత్రను ఆపడానికి బిజెపి చిల్లరరాజకీయాలుచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విరుచుకు పడ్డారు. బిజెపికి వ్యతిరేకంగా విపక్షాలన్నీ ఏకం కావాలని రాహుల్ పిలుపునిచ్చారు. కోవిడ్ విజృంభిస్తున్న తరుణంలో జోడోయాత్రపై ఆంక్షలు విధిస్తోన్న బిజెపి ప్రభుత్వంపై రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. దేశంలో కోవిడ్ విజృంభిస్తోందని



రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్రను ఆపమని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా రాహుల్‌కి లేఖ రాశారు. ఈ లేఖపై రాహుల్ శనివారం స్పందించారు. మహమ్మారిని అడ్డుగా చూపుతూ ప్రజాదరణ పొందుతున్న యాత్రను ఆపడానికి బిజెపి చిల్లర రాజకీయాలు పాల్పడుతోంది.. వాటిని మానుకోవాలని ఆయన అన్నారు. అలాగే యాత్రలో పాల్గొనేటప్పుడు బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో వెళ్లమని హోంమంత్రిత్వశాఖ చెబుతోంది. అయితే యాత్రలో నేను కాలి నడకన నడవాలి. అలాంటప్పుడు బుల్లెట్‌ప్రూఫ్ వాహనంలో ఎలా వెళ్లగలను? భద్రత కోసం మిగతా... 2లో



## వచ్చే ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థి రాహుల్

**బిజెపికి వ్యతిరేకంగా అన్ని పక్షాలను ఏకతాటిపైకి తెస్తా**

**బీహార్ సిఎం నితీశ్ కుమార్ సంచలన ప్రకటన**

**పాట్నా,డిసెంబర్31(ప్రజామంటలు):** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీయే ప్రధాని అభ్యర్థిగా ఉంటారని మిగతా... 2లో



పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

- ఎడిటర్

## రాష్ట్ర డిజిపిగా అంజనీకుమార్ బాధ్యతలు

**లక్డీకాపూల్ కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ**

**అభినందనలు తెలిపిన పోలీస్ ఉన్నతాధికారులు**

**పదవీవిరమణ చేసిన డిజిపి మహేందర్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు**

**హైదరాబాద్,డిసెంబర్31(ప్రజామంటలు):** తెలంగాణ నూతన డీజీపీగా అంజనీ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, సీపీలు సీవీ ఆనంద్, మహేశ్ భగవత్‌తో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజనీ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. లక్డీకాపూల్ హెడ్‌క్వార్టర్స్‌లో తెలంగాణ నూతన డీజీపీగా అంజనీకుమార్ బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీకి సీపీలు, ఎస్పీలు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. 1990 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన అంజనీకుమార్.. ఇప్పటివరకు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్.. ఏసీబీ డైరక్టర్ మిగతా... 2లో



## తెలంగాణలో శాంతిభద్రతలకు పెద్దపీట

**ప్రజలకు చేరువగా పోలీస్ వ్యవస్థ**

**ఆధునిక టెక్నాలజీతో నేరాల నియంత్రణ**

**పోలీస్ అకాడమీలో వీడ్కోలు కార్యక్రమంలో మహేందర్ రెడ్డి**

**హైదరాబాద్,డిసెంబర్31(ప్రజామంటలు):** తెలంగాణ ఏర్పడ్డాక శాంతిభద్రతల గురించి అపోహలున్నా.. వాటిని అధిగమించి శాంతియుతంగా ముందుకెళ్లామని డీజీపీ మహేందర్ రెడ్డి అన్నారు. పోలీసు వ్యవస్థను ప్రజలకు మిగతా... 2లో





## సిఎంను కలసిన డిజిపి అంజనీకుమార్

**హైదరాబాద్,డిసెంబర్31(ప్రజామంటలు):** ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను డీజీపీ అంజనీ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు డీజీపీగా అవకాశం కల్పించినందుకు సీఎం కేసీఆర్‌కు డీజీపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అంజనీ కుమార్‌కు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ నూతన డీజీపీగా అంజనీ కుమార్ శనివారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, సీపీలు సీవీ ఆనంద్, మహేశ్ భగవత్‌తో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజనీ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఇవాళ ఉదయం తెలంగాణ స్టేట్ పోలీసు అకాడమీలో మహేందర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. మిగతా... 2లో

## గుజరాత్‌లో కోవిడ్ కొత్త వేరియంట్

**గుర్తించిన అధికారులు...చర్యలకు ఉపక్రమణ**

**అహ్మదాబాద్,డిసెంబర్31(ప్రజామంటలు):** ప్రమాదకరమైన కొవిడ్ కొత్త వేరియంట్ భారత్‌లోకి ప్రవేశించింది. ఈ వేరియంట్ తొలి కేసు గురజరాత్‌లో నమోదైంది. ఇది గత వేరియంట్‌తో పోలిస్తే 120



రెట్లు ఎక్కువ అంటువ్యాధి అని అమెరికన్ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఈ వేరియంట్‌ను ఇటీవలనే అమెరికాలో కనుగొన్నారు. ఈ వేరియంట్‌ను సూపర్ వేరియంట్‌గా నిపుణులు పేర్కొంటున్నారు. దీని కారణంగా దవాఖానల్లో చేరే వారి సంఖ్య నిరంతరం పెరుగుతున్నది. ఇది అన్ని రకాల వేరియంట్ల కన్నా వేగంగా మన రోగనిరోధక వ్యవస్థను తప్పించుకునే ప్రత్యేకతను కలిగి ఉన్నదని చైనీస్ మూలాలున్న అమెరికన్ ఆరోగ్య నిపుణుడు ఎరిక్ ఫీగెల్ డింగ్ వెల్లడించారు. ఈ కొత్త వేరియంట్‌ను గుర్తించిన 17 రోజుల్లోనే ఎంతో మంది అనారోగ్యం పాలయ్యారు. 108 శాతం వేగంగా విస్తరిస్తున్నది. దీని విస్తరణ క్రిస్మస్ కంటే ముందుగానే ప్రారంభమైంది. ఇప్పుడు దీని విస్తరణ వేగం 120 శాతంగా ఉన్నట్లు పరిశోధకులు చెప్తున్నారు. మిగతా... 2లో

## పోప్ బెనడిక్ట్ 16 కన్నుమూత

**అనారోగ్యంతో మరణించినట్లు ప్రకటన**



**వాటికన్,డిసెంబర్31(ప్రజామంటలు):** మాజీ పోప్ బెనెడిక్ట్ 16 అనారోగ్యం కారణంగా శనివారం నాడు వాటికన్ లోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయన వయసు 95 సంవత్సరాలు. వాటికన్‌లోని మేటర్ ఎక్స్‌లెసీయా మొనాస్ట్రీలో ఉదయం 9.34 గంటలకు పోప్ ఎమిరైటస్ బెనడిక్ట్ ద సిక్స్‌టీన్త్ కన్నుమూసినట్టు విషాదంతో తెలియజేస్తున్నానని ఆయన తరపు ప్రతినిధి తెలియజేశారు. 2023 జనవరి 2వ తేదీన పోప్ పార్థివదేహాన్ని సెయింట్ పీటర్స్ బసిలికాలో సందర్శన కోసం ఉంచుతామని తెలిపారు. జర్మనీలో జన్మించిన జోసెఫ్ రాట్జింగర్ 78 ఏళ్ల వయస్సులో 2005లో పోప్‌గా ఎన్నికయ్యారు. 16వ బెనెడిక్ట్‌గా తన పేరు ఎంచుకున్నారు. 2013 ఫిబ్రవరి వరకూ బాధ్యతలు నిర్వహించిన ఆయన అనారోగ్యం కారణగా బాధ్యతల నుంచి తప్పుకున్నారు. పోప్ బెనెడిక్ట్ పదవిలో ఉన్న సమయంలో క్యాథలిక్ చర్చి పలు ఆరోపణలు, న్యాయవివాదాలను ఎదుర్కొంది. దశాబ్దాల పాటు మతాధికారులు చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారన్న అంశంపై నివేదకలు వెలుగులోకి వచ్చాయి. తాను ఆర్చిబిషప్‌గా ఉన్న కాలంలో అలాంటి అకృత్యాల కేసుల పరిష్కారం విషయంలో పొరపాట్లు జరిగాయని ఆయన గత ఏడాది అంగీకరించారు. అయితే తాను ఎలాంటి అనుచిత చర్యలకు పాల్పడలేదని తెలిపారు. కాగా, ఆయన తరువాత పోప్ అయిన ఫ్రాన్సిస్ ఇటీవల వాటికన్ సిటీకి వెళ్లి పోప్ బెనెడిక్ట్ ఆరోగ్యం గురించి వాకబు చేశారు. పోప్ బెనెడిక్ట్ చాలా అనారోగ్యంతో ఉన్నారని, ఆయన కోలుకోవాలని ప్రార్థనలు చేయాలని మూడు రోజుల క్రితం ఆయన కోరారు.

## అయ్యప్పస్వామిపై దుర్భాషలు

**స్వాముల ఆందోళనతో రంగంలోకి దిగిన పోలీసులు**

**వరంగల్‌లో బైరి నరేశ్ అరెస్ట్..కొడంగల్‌కు తరలింపు**

**వరంగల్,డిసెంబర్31(ప్రజామంటలు):** అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న నరేష్‌ను వరంగల్‌లో అదుపులోకి తీసుకున్నారు. అయ్యప్ప స్వామిని ఉద్దేశించి అసభ్యకరంగా,ఉదయేశ్యపూర్వకంగా వ్యాఖ్యలు చేసిన భైరి నరేష్‌ను అరెస్ట్ చేయాలని అయ్యప్ప మాలాధారులు అన్ని జిల్లాల్లో ఆందోళనలు చేపట్టారు. పలు పోలీస్ స్టేషన్లలో బైరి నరేష్‌పై కేసులు నమోదయ్యాయి. హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు



చేసిన భైరి నరేష్‌పై శుక్రవారం కొడంగల్ పోలీసులు నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాగా.. రెండు రోజుల క్రితం ఓ సభలో మిగతా... 2లో

## పంజావిసురుతున్న చలిపులి



**దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**హిమాలయాల మీదుగా శీతల గాలులు**

**న్యూఢిల్లీ,డిసెంబర31(ప్రజామంటలు):** ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోవడమే గాకుండా చలి గాలులు విపరీతంగా పెరిగాయి. కులూమనాలిలో మంచు గడ్డకు పోతోంది. అనేకమంది పర్యాటకుకులు మంచులో చిక్కుకోగా వారిని కాపాడారు. మిగతా... 2లో

## ఆరోగ్య శ్రీ సేవలను పిహెచ్‌సిలకు విస్తారించాం

**సంపదను పెంచి పేదలకు పంచుతున్న కెసిఆర్**

**దేశానికి అన్నం పెట్టేస్థాయికి ఎదిగిన తెలంగాణ**

**న్యూ ఇయర్ విషెస్ చెప్పిన మంత్రి హరీష్‌రావు**

**సిద్దిపేట,డిసెంబర్31(ప్రజామంటలు):** సిఎం కెసిఆర్ రాష్ట్ర సందను పెంచి రాష్ట్రంలోని పేద ప్రజలకు పంచుతున్నారని మంత్రి హరీష్‌రావు అన్నారు. ఆరోగ్య శ్రీ సేవలను పిహెచ్‌సిలకు విస్తారించామని మంత్రి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మన దగ్గర ఎక్కువగా డాక్టర్లు అవుతున్నారని, రికార్డు స్థాయిలో డాక్టర్ల నియామకం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. ప్రజలకు మంత్రి హరీష్‌రావు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, మీ అందరికి మంచి జరగాలని నూతన సంవత్సరం సందర్భంగా ఆకాంక్షిస్తున్న అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2022 లో ఒక వైపు జిల్లా మరో వైపు రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించి, వృద్ధిలో ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలిచిందన్నారు.. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా అన్ని రంగాల్లో



జిల్లాను , రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం కృషి చేసి, ప్రజలకు మెరుగైన పాలన అందించే లక్ష్యంగా పని చేస్తామన్నారు. గత సంవత్సరం లో ఎన్నో ప్రగతి పురోగతి సాదించి జిల్లాను అభివృద్ధి పథంలో ఆదర్శంగా నిలిచిందన్నారు. నీళ్లు,నిధులు, నియామకం కోసం ఉద్యమం చేసి ఇతర రాష్ట్రాలకు అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. దక్షిణ దేశానికి ధాన్యగారంగా తెలంగాణ మారిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో 60 ఏళ్లలో మూడు మెడికల్ కళాశాలలు వస్తే మిగతా... 2లో



# మరోమారు కరోనా భయాలు

(మొదటి పేజీ తరువాయి)
ఆనందంగా అడుగులు వేద్దామనుకుంటున్న తరుణంలో ప్రపంచదేశాలన్నీ మళ్లీ అప్రమత్తం కాక తప్పలేదు. జపాన్, అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో గణనీయంగా కేసులు పెరుగు తున్నాయి. భారత్‌లో కూడా జనవరిలో నాలుగో వేవ్ వస్తుందన్న ఆందోళనలు నెలకొన్నాయి. చైనా లోనూ మెజారిటీ జనాభా వైరస్ బారిన పడుతున్న నేపథ్యంలో ఇక ఆ మహమ్మారి కథ పూర్తిగా ముగిసి పోకున్నా.. సాధారణ జలుబులా మారిపోతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే.. 2023 నుంచి కొవిడ్ కేసుల సంఖ్యను, దానికి సంబం ధించిన డేటాను ప్రచురించకూడదని యూకే ఇప్పటికే నిర్ణయించింది. అయితే.. కొత్త వేరియంట్ నేపథ్యంలో టెస్టుల సంఖ్య పెంచడం వల్ల కేసుల సంఖ్య కూడా సహజం గానే పెరుగుతుందని.. దాని గురించి ఆందో ళన చెందాల్సిన పని లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు.ఎందుకంటే... భారత్ ఎదుర్కొన్న డెల్టా వేరియంట్‌తో పోలిస్తే కొత్త వేరియంట్ల తీవ్రత చాలా తక్కువని, వేవ్ వచ్చినా ఆస్పత్రిపాలయ్యే, మరణించేవారి సంఖ్య చాలా చాలా తక్కువగా ఉంటుందని వారు చెబుతు న్నారు. భయపడకుండా కొవిడ్ నిబంధనలు పాటిస్తే సరిపోతుందని సూచిస్తు న్నారు. పెద్దఎత్తున ఇన్ఫెక్షన్లు, సమర్థమైన వ్యాక్సిన్ల కారణంగా ప్రపంచదేశాలన్నింటి లోనూ ఇప్పటికే కరోనాకు హెర్డ్ ఇమ్యూనిటీ రావడం.. వల్ల కూడా ముప్పు తక్కువేనని అంటున్నారు. కరోనా దెబ్బకు కుదేలైన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మళ్లీ పుంజు కుంటోం దనుకున్న దశలో మొదలైన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం.. ఈ ఏడాది మళ్లీ పలు దేశాల ఆర్థిక వ్యవస్థలను అతలాకుతలం చేసేసింది! ఈ యుద్ధంలో రెండు వైపులా చెరో లక్ష మంది సైనికులు చనిపోయి ఉంటారని అంచనా! ఈ యుద్ధం వల్ల ఈయూ దేశాలు ముడిచమురు సంక్షోభంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతు న్నాయి. ఇన్ని దేశాలకు ఇన్ని ఇక్కట్లు కలిగి స్తున్న ఈ యుద్ధం 2023లో ముగిసేనా? శాంతి నెలకొనేనా? లేక చాలామంది భయ పడుతున్నట్టు అణుయుద్ధానికి దారి తీస్తుందా? అంటే.. క్షేత్రస్థాయిలో యుద్ధం తీవ్రంగానే కొనసాగుతున్నప్పటికీ ఉక్రెయిన్ నుంచి తాము విలీనం చేసుకున్న భూభాగాల్ని రష్యాలో భాగంగా పరిగణిస్తే చర్చలకు తాను సిద్ధమని పుతిన్ ప్రకటించడం ఒకింత ఆశావహ పరి ణామం. దానికి తోడు.. అణ్వాయుధాలను విచక్షణ లేకుండా ముందుగా ప్రయోగించ బోమని పుతిన్ ఇప్పటికే ప్రకటించడం కూడా ఊరటనిచ్చేదే. అలాగని పూర్తిగా వెనక్కి తగ్గేందుకు కూడా పుతిన్ సిద్ధంగా ఉన్నట్లు కనిపించట్లేదు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కొనసాగితే ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలకు అది పెద్ద దెబ్బే! అందునా 2023లో భారీ మాంద్యం ముప్పు పొంచి ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఈ యుద్ధం ముగియడం ఎంతైనా అవసరం. లేకుంటే ఆర్థిక ఎదుగుదల అన్నది భారత్‌కు తీవ్ర ప్రమాదంగా మారనుంది.

# వచ్చే ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థి రాహుల్

(మొదటి పేజీ తరువాయి)
బీహార్ సిఎం నితీశ్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మిత్రపక్షమైన కాంగ్రెస్‌తో తనకు ఎలాంటి సమస్యలు లేవని సీఎం నితీష్ కుమార్ అన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా అన్ని పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తానని చెప్పారు. బిహార్ లో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం నితీష్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 4.3 నుంచి 2.9 శాతానికి తగ్గడంపై నితీష్ ఆందోళన వ్యక్తం చేశారు. తాము దానిని 2.0కి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. కుటుంబంలో ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉండకూడదని చాలా మంది ఆంక్షలు విధించాలని అంటున్నారు. ఇలాంటి పనికిమాలిన మాటలు ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. అందులో ఏమైనా అర్థం ఉందా అని ప్రశ్నించారు. ఆడ పిల్లలు చదువుకుంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. రాష్ట్రంలో మిత్రపక్షమైన కాంగ్రెస్ తో తనకు ఎలాంటి సమస్యలు లేవని సీఎం నితీష్ కుమార్ అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీయే ప్రధాని అభ్యర్థిగా ఉంటారని స్పష్టం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా అన్ని పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తానని చెప్పారు. బిహార్ లో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం నితీష్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 4.3 నుంచి 2.9 శాతానికి తగ్గడంపై నితీష్ ఆందోళన వ్యక్తం చేశారు. తాము దానిని 2.0కి తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. కుటుంబంలో ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉండకూడదని చాలా మంది ఆంక్షలు విధించాలని అంటున్నారు. ఇలాంటి పనికిమాలిన మాటలు ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. అందులో ఏమైనా అర్థం ఉందా అని ప్రశ్నించారు. ఆడ పిల్లలు చదువుకుంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు.

# రాష్ట్ర డిజిపిగా అంజనీకుమార్ బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)
జనరల్‌గా విధులు నిర్వహించారు. హైదరాబాద్ సీపీగా, అడిషనల్ డీజీపీగా వ్యవహరించారు. రాష్ట్రపతి పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ అందుకున్నారు. నక్సల్స్ ఏరియాలో పని తీరుకుగాను.. అంజనీకుమార్ ఇంటర్నల్ సెక్యూరిటీ మెడల్ అందుకున్నారు. ఉదయం తెలంగాణ స్టేట్ పోలీసు అకాడమిలో మహేందర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనకు పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. సాదరంగా సాగనంపారు. తరవాత డిజిపిగా అంజనీకుమార్ పదవీబాధ్యతలు స్వీకరించారు. 1992లో జనగామ ఏఎస్పీగా నియమితులైన అంజనీకుమార్ అంచెలంచెలుగా ఎదిగి డీజీపీ అయ్యారు. మహబూబ్ నగర్ అదనపు ఎస్పీ (ఆపరేషన్స్)గా, ప్రకాశం, గుంటూరు జిల్లాల ఎస్పీగా పనిచేశారు. 1998లో ఐక్యరాజ్య సమితికి డిప్యూటేషన్‌పై వెళ్లి బోస్నియాలో శాంతిదళాలతో కలిసి పనిచేశారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చి రెండు మెడళ్లు పొందారు. 2003 వరకు సీఐఎస్ఎఫ్‌లో పనిచేసి, అనంతరం రాష్ట్ర సర్వీసులకు వచ్చారు. 2005 నుంచి 2011 వరకు గుంటూరు, నిజామాబాద్ రేంజ్ డీఐజీగా, కౌంటర్ ఇంటెలిజెన్స్ డీఐజీగా, గ్రేహౌండ్స్ చీఫ్‌గా విధులు నిర్వర్తించారు. 2011-2012 మధ్యలో వరంగల్ ఐజీగా, 2012-2013 వరకు ఐజీ కమ్యూనికేషన్‌గా, 2018-2021 వరకు హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా, అనంతరం ఏసీబీ డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు.

రాష్ట్ర డీజీపీగా నియమితులైన అంజనీ కుమార్‌కు ప్రస్తుతం పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు. ఐపీఎస్ అధికారుల్లో సీనియార్టీ జాబితాలో అంజనీకుమార్ ముందువరుసలో ఉన్నారు. 1966 జనవరి 28న బీహార్‌లో జన్మించిన అంజనీకుమార్.. పాట్నా సెయింట్ జేవియర్ స్కూల్‌లో ప్రాథమిక, ఉన్నత విద్యను, ఢిల్లీ విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తి చేశారు. ఐపీఎస్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు రెండు అవార్డులతోపాటు రాష్ట్రపతి పోలీసు మెడల్ అందుకొన్నారు. 2026 జనవరిలో పదవీవిరమణ చేయనున్నారు.

# తెలంగాణలో శాంతిభద్రతలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)
చేరువగా ఉండేలా చేశామని డీజీపీ మహేందర్ రెడ్డి అన్నారు. పోలీస్ శాఖకు సీఎం కేసీఆర్ దిశా నిర్దేశం చేసి శాంతిభద్రతలకు పెద్దపీట వేశారని చెప్పారు. డీజీపీ మహేందర్ రెడ్డి పదవీకాలం శనివారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమిలో పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పోలీస్‌స్టేషన్ అవసరాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించామని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందేలా ఎన్నో చర్యలు చేపట్టామని తెలిపారు. దీంతో ఆపదలో ఉన్నవారికి పోలీసులు ఉన్నారనే నమ్మకాన్ని పోలీస్ వ్యవస్థ ఇచ్చిందని వెల్లడించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ ఒక దేవాలయం లాందని చెప్పారు. పోలీసు అధికారులు తనపై చూపిన ఆదరణకు ధన్యవాదాలు తెలిపారు. గత 36 ఏండ్లుగా పోలీస్ శాఖలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. తదుపరి డీజీపీగా బాధ్యతలు చేపట్టనున్న అంజనీ కుమార్‌కు అభినందనలు తెలిపారు.

ఆయన నేతృత్వంలో పోలీస్ వ్యవస్థ మరింత ముందుకెళ్తుందని చెప్పారు. టెక్నాలజీని ఉపయోగించుకుని ఎన్నో కేసులను పరిష్కరించామని అన్నారు. రానున్న రోజుల్లో నేరాలన్నీ డిజిటల్ రూపంలో జరుగుతాయని, అందువల్ల పోలీసులంతా టెక్నాలజీతో అప్డేట్ అవ్వాలని సూచించారు. విజనరీని దృష్టిలో ఉంచుకుని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ని రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.

పోలీస్ శాఖలో పనిచేస్తున్న వారి జీత భత్యాలు, సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని వెల్లడించారు. ట్రాఫిక్ పోలీసులకు 30 శాతం అలవెన్సులు, హోమ్‌గార్డులకు రూ.20 వేల జీతాన్ని ఇస్తున్నామన్నారు. అర్బన్ ఏరియాలను కవర్ చేస్తూ ప్రభుత్వం 7 కమిషనరేట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 27 వేల మంది పోలీసులను రిక్రూట్ చేశామన్నారు. మరో 17 వేల పోస్టులు భర్తీ చేయబోతున్నామని చెప్పారు. అద్భుత పనితీరు కనబరిచిన పోలీసులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల భద్రతకి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఇన్‌చార్జ్ డీజీపీ అంజనీ కుమార్ అన్నారు. దేశ అభివృద్ధికి తెలంగాణ గ్రోత్ ఇంజిన్ లాంటిదని చెప్పారు. పోలీసు వ్యవస్థలోకి టెక్నాలజీ తెచ్చేందుకు మహేందర్‌రెడ్డి కృషి చేశారని తెలిపారు. ఆయన తెచ్చిన సంస్కరణలను కొనసాగిస్తానని వెల్లడించారు.

డీజీపీ హోదా ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ చేసిన మహేందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ టీమ్‌తో కలిసి పనిచేయడం తన అదృష్టమన్నారు.

# జోడోయాత్రను ఆపేందుకు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)
ఏం చేయాలో వారికి తెలుసు అని రాహుల్‌గాంధీ తెలిపారు. జోడోయాత్రలో ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తున్నందుకు తనపై కేంద్ర ప్రభుత్వం కేసు పెట్టేందుకు యత్నిస్తోందని రాహుల్ ఆరోపించారు. అలాగే జోడోయాత్రను పెరిగిన నిరుద్యోగం, ధరల పెరుగుదల వల్ల ప్రజలు పడుతున్న సమస్యల్ని తెలుసుకోవడం జరిగిందని రాహుల్ చెప్పారు. కొత్త ఆలోచనలతో.. దేశానికి కొత్తగా ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా బిజెపి జోడోయాత్రపై బిజెపి చాలా



ఎత్తిచూపుతున్న బిజెపికి.. వారి రోడ్‌షోలు కనిపించడం లేదా మరి వాటిమాటేమిటి? అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జోడోయాత్రలో ప్రతిపక్షనాయకులు పాల్గొంటున్నారని, కొంతమంది రాజకీయ ఒత్తిళ్లతో పాల్గొనలేకపోవడాన్ని తాను అర్థంచేసుకున్నట్లు చెప్పుకొచ్చారు. యుపిలో చేపట్టనున్న జోడో యాత్రకు ఎస్పీనేత అఖిలేష్ యాదవ్, యాయావతి కూడా వారి మద్దతు తెలిపారు. ఈ యాత్ర ద్వారా తాను దేశంలో ప్రచారాలు చేస్తుందన్నారు. మీ దగ్గర డబ్బులున్నప్పటికీ నిజంతో పోరాడలేరని బిజెపి నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలకు రాహుల్ కౌంటర్ ఇచ్చారు. బిజెపి ఎంత దూకుడుగా దాడిచేస్తే తానంతగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని భావిస్తున్నట్లు రాహుల్ అన్నారు. బిజెపి నేతలే నాకు గురువులు... వారే నాకు ఈవిధమైన శిక్షణ ఇస్తున్నారంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

## కొత్తగా 929 మంది డాక్టర్ల ఎంపిక

**రాష్ట్రంలో వైద్య రంగం పనితీరు అద్భుతం**

**నియామక పత్రాలు అందచేసిన హరీష్ రావు**

హైదరాబాద్,డిసెంబర్31(ప్రజామంటలు): రాష్ట్రంలో వైద్య రంగం అద్భుతంగా పనిచేస్తోందని ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కొత్తగా ఎంపికచేసిన 929 మంది డాక్టర్లకు అపాయింట్



మెంట్ ఆర్డర్స్ అందజేశారు. సీఎం కేసీఆర్ ప్రకటించినట్టుగా కొత్త వైద్య నియామకాలు చేపడుతున్నామని చెప్పారు. పేద విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు 33 జిల్లాల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభించనున్నట్లు హరీశ్ రావు ప్రకటించారు. ఎంబీబీఎస్ సీట్లలో మన రాష్ట్రం ఫస్ట్ ప్లేసులో, పీజీ సీట్లలో 2వ స్థానంలో ఉందని చెప్పారు. ప్రభుత్వ వైద్యం అందించడంతో తెలంగాణ 3వ స్థానంలో ఉండటం గర్వకారణమని అన్నారు. శిశు మరణాలు తగ్గించేందుకు కృషి చేయాలని డాక్టర్లకు పిలుపునిచ్చిన హరీశ్.. ఆరోగ్య శ్రీ సేవలను పీహెచ్‌సీలకు విస్తరించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. డబ్బు పెట్టి ఏదైనా కొనొచ్చుగానీ ప్రాణాలు కొనలేమని, అలాంటి ప్రాణాలు కాపాడే శక్తి ఒక్క డాక్టర్స్‌కే ఉందని హరీశ్ రావు అన్నారు. కొత్త డాక్టర్ల రిక్రూట్ మెంట్ ప్రాసెస్ పారదర్శకంగా పూర్తి చేశామన్న ఆయన.. వారందరూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన డాక్టర్లందరికీ పీజీ సీట్లలో రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. ఇచ్చిన పోస్టింగ్‌లలో పని చేసి ప్రజల మన్ననలు పొందాలే తప్ప ట్రాన్స్‌ఫర్ల కోసం ప్రయత్నించవద్దని హరీశ్ రావు సూచించారు.

# గుజరాత్‌లో కోవిడ్ కొత్త వేరియంట్

(మొదటి పేజీ తరువాయి)
గత రెండు వారాల్లో ఈ కొత్త వేరియంట్ బారిన పడిన వారి సంఖ్యను అమెరికాకు చెందిన సీడీసీ వెల్లడించలేదని ఎరిక్ చెప్పారు. చైనా మాదిరిగానే అమెరికా కూడా ఈ కొత్త వేరియంట్ డాటాను దాచిపెడుతున్నదని ఆరోపించారు. కేవలం 40 శాతం విస్తరణ వేగం ఉన్నట్లు చెప్పేదంతా అబద్ధమని ఆయన కొట్టిపడేశారు. చీః.1.5 వేరియంట్ అమెరికాలోని నగరాల్లో వేగంగా విస్తరిస్తున్నది. అమెరికా నుంచి ఇతర దేశాలకు వ్యాప్తి చెందినట్లుగా నిపుణులు గుర్తించారు. సింగపూర్‌లో కనుగొన్న వేరియంట్ కంటే 96 శాతం వేగంగా వ్యాపిస్తుందని వారు చెప్తున్నారు. న్యూయార్క్‌లో ఈ కొత్త వేరియంట్ అక్టోబర్ నెలలోనే వ్యాప్తిచెందడం మొదలైందని ఎరిక్ స్పష్టం చేశారు. కొత్త వేరియంట్ ఒమిక్రాన్ మాదిరిగా లేకపోవడం వల్ల దీని ప్రమాదంపై ప్రజలను ప్రభుత్వం హెచ్చరించలేకపోయిందని నిపుణులు అంటున్నారు. ఇది ఒమిక్రాన్ మాదిరిగా కాకుండా ప్రత్యేక రీకాంబినేషన్ అని, ఇది ఇప్పటికే పరివర్తన చెందిన రెండు కరోనా వేరియంట్లతో రూపొందినట్లుగా పరిశోధకులు గుర్తించారు.

# పంజావిసురుతున్న చలిపులి

(మొదటి పేజీ తరువాయి)
అలాగే వాహనాలు మంచులో కూరుకుపోయాయి. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. శీతల గాలుల నుంచి ప్రజలు రక్షణ చర్యలు తీసుకోవాలని, వృద్ధులు, పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. చలి తీవ్రత రాత్రివేళల్లో మరింత ఎక్కువగా ఉంటుంది. విశాఖ ఏజెన్సీని చలి వణికిస్తోంది. లంబసింగిలో అత్యల్పంగా కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. చింతపల్లిలో కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. తెలంగాణలో ఏజెన్సీలో చలిగాలుల తీవ్రత అధికంగా ఉంది. కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోవడంతో వృద్ధులు, పసి పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి తీవ్రతకు స్వెట్టర్లు, గ్లౌజులు, మాస్కులు, హీటర్లకు డిమాండ్ బాగా పెరిగింది. మరోవైపు శీతల గాలుల ఉధృతి పెరగడంతో రాష్ట్ర ప్రజలు చలితో ఇబ్బందుల పాలవుతున్నారు. ఉత్తర, ఈశాన్య భారత రాష్ట్రాల నుంచి రెండువైపులా శీతల గాలులు తెలంగాణవైపు వీస్తున్నాయి. ఉష్ణోగ్రతలు సాధారణంకన్నా 6 డిగ్రీల వరకు తక్కువగా నమోదవుతున్నాయి. రాత్రి చలి, పగలు పొడి వాతావరణం వల్ల ప్రజలు శ్వాసకోశ సమస్యలతో అవస్థలు పడుతున్నారు. ఆదిలాబాద్, మెదక్‌లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా పడిపోవడం సాధారణం అని చెప్పారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా చలి వాతావరణం అధికంగా ఉంది. హిమాలయాల నుంచి దేశమంతటికీ శీతల పవనాలు అధికంగా వీస్తున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి భయానికి ప్రజలు గడపదాటాలంటే భయపడుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయాయి. శీతల గాలులు వీచడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రజలు గజగజ వణుకుతున్నారు. రాబోయే రోజుల్లో ఈదురు గాలులతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణశాఖ నిపుణులు పేర్కొంటున్నారు. బయట వెళ్లాల్సి ఉంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొగమంచు ఆవరించడంతో రహదారులు నిర్మానుష్యంగా మారాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండటంతో లైట్లు వేసుకొని ముందుకు కదలాల్సిన పరిస్థితి నెలకొంది. మన్యంలో కశ్మీర్‌ను తలపిస్తున్న ఈ వాతావరణంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# అయ్యప్పస్వామిపై దుర్భాషలు

(మొదటి పేజీ తరువాయి)
హిందూ దేవుళ్లను, అయ్యప్ప స్వామిని ఉద్దేశిస్తూ నరేష్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ఇది తీవ్ర దుమారం రేపింది. రాష్ట్ర వ్యాప్తంగా అయ్యప్ప మాలధారులు నిరసనలు, రాస్తారోకో చేపట్టారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న నరేష్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయ్యప్పస్వామి, ఇతర హిందూ దేవుళ్లపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన నాస్తికుడైన బైరి నరేష్‌ను తెలంగాణ వ్యాప్తంగా అయ్యప్ప స్వామి భక్తుల నుంచి తీవ్ర నిరసనల నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. వరంగల్‌లో బైరి నరేష్‌ను అరెస్టు చేసిన పోలీసులు వికారాబాద్ ఎస్పీ కార్యాలయానికి తరలించ నున్నట్లు సమాచారం. అంతకుముందు, నరేష్ రెండు రోజుల క్రితం కొడంగల్ నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో అయ్యప్ప స్వామి, ఇతర హిందూ దేవుళ్లపై కించపరిచే వ్యాఖ్యలు చేసిన ముచ్చట తెలిసిందే. ఆయన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన అయ్యప్ప స్వామి భక్తులు ఆయనపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ 1950ని నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా నిరసనలు చేస్తున్నారు. నాలుగు బృందాలను రంగంలోకి దించిన పోలీసులు అతడిని వెతికి ఎట్టకేలకు వరంగల్‌లో అరెస్టు చేశారు.అయితే.. మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించమని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి స్పష్టం చేశారు.

# ప్రాథమిక స్థాయిలోనే బలమైన పునాది

**అప్పడే విద్యార్థులు దూసుకెళ్తారు**

**పాఠశాల తొలిమెట్టు కార్యక్రమంలో మంత్రి నిరంజన్ రెడ్డి**

వనపర్తి,డిసెంబర్31(ప్రజామంటలు): ప్రాథమిక స్థాయిలోనే బలమైన పునాదులు ఉంటే విద్యార్థులు



అన్ని రంగాల్లో దూసుకెళ్తారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల అవగాహన, సంగ్రహణ శక్తిని బట్టి ఉపాధ్యాయుల బోధన ఉండాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని గోపాల్ పేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు రేవల్లి, గోపాల్ పేట మండలాల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళాను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతరం అధ్యయనం చేయాలని, విద్యార్థులకు విషయం నేరుగా అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. ఎప్పటికప్పుడూ టీచింగ్, లర్నింగ్ టెక్నిక్ లను అందిపుచ్చుకోవాలని కోరారు. వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారి మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యాశాఖలో తొలిమెట్టు కార్యక్రమం అభినందనీయమని, ఇంటర్, డిగ్రీ స్థాయిలో కూడా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డారు. ఉన్నత చదువులు చదివిన వారిలో కూడా ప్రాథమిక అంశాల మీద అవగాహన ఉండడం లేదని అన్నారు. ప్రతి పదివేల మందికి సగటున 44 మంది వైద్యులు ఉండాలని,ఈ సగటున అమెరికాలో కూడా వైద్యులు లేరని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తెలంగాణలో కార్యక్రమాలు జరుగబోతున్నాయని వెల్లడించారు.

## ఆరోగ్య శ్రీ సేవలను పిహెచ్‌సిలకు విస్తారించాం

(మొదటి పేజీ తరువాయి)
ఆరు ఏళ్ళలో 12 మెడికల్ ఏర్పాటు చేశామని సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగాల నియామకంలో మొదటి దశలో 1.47 లక్షల ఉద్యోగాలు పూర్తి చేశామని, ఇప్పుడు 81 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇందులో మొదటగా 929 మంది డాక్టర్లు విధుల్లో చేరబోతున్నారని అన్నారు. ఒక్క వైద్యశాఖలోనే అనేక నియామకాలు కేటాయించామని, మరో 1147 అసిస్టెంట్ ప్రొఫెసర్లకు నోటిఫికేషన్ ఇచ్చామని తెలిపారు. మరో మూడు నెలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం జరుగుతుందని మంత్రి అన్నారు. 5204 స్టాఫ్ నర్సులకు నోటిఫికేషన్ ఇచ్చామని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో 4 నెలల్లో 10,283 ఖాళీలు భర్తీ చేశామన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు వైద్య ఆరోగ్యశాఖలో 21,202 ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. మల్లన్నస్వామి దయతో జిల్లాకు మల్లన్న సాగర్ కి గోదావరి జలాలు తెచ్చి జిల్లాను సస్యశ్యామలం చేశామన్నారు. అదే స్ఫూర్తితో ఈ నూతన సంవత్సరంలో సిద్దిపేట ప్రాంతానికి రైలు , జాతీయ రహదారి, వెయ్యే పడకల ఆసుపత్రి , యువత కు ఉపాధి కలిపించే ఐటి టవర్ ఇలా ఎన్నో ప్రగతి పనులు మీ ముందు కు తెస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని కోరుకుంటున్నఅన్నారు. ముఖ్యంగా విద్యార్థులు,యువత నూతన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని, వాటిని చేరుకునేలా ఒక ప్రణాళికతో ముందుకు సాగాలని మంత్రి కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో వస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏర్పరుచుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలని కోరుకున్నారు. 2022 వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ,2023 లోకి అడుగుపెడుతున్న వేళ అందరికీ శుభం కలగాలని కోరుకుంటూ మరొక్కసారి అందరికీ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ మంత్రి హరీష్ రావు శుభకాంక్షలు తెలిపారు.

## ప్రగతిభవన్ ముట్టడికి యూత్ కాంగ్రెస్ యత్నం

**నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు**

హైదరాబాద్,డిసెంబర్31(ప్రజామంటలు): ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించిన యూత్ కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శివసేనారెడ్డితో పాటు మరికొంతమంది నేతలను అరెస్ట్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కరువయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతీ, యువకులు ఉద్యమాలు చేస్తేనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని అన్నారు. పోలీస్ ఉద్యోగాల భర్తీ విషయంలో ఏర్పడిన గందరగోళంపై ప్రగతిభవన్ ముట్టడికి యూత్ కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే ప్రగతిభవన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రగతిభవన్ ముట్టడికి పిలుపునివ్వడంతో అక్కడ భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. విడతల వారీగా ప్రగతిభవన్ ముట్టడికి యూత్ కాంగ్రెస్ నాయకులు వస్తున్నారు. మరోవైపు.. 3 రోజుల క్రితం ఇందిరాపార్క్ వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు 'సమరదీక్ష' చేసిన విషయం తెలిసిందే.

## కృష్ణవేణి స్కూల్
## న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సికింద్రాబాద్ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** భోలక్ పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నూతన సంవత్సర 2023 క్యాలెండర్ ను శనివారం కృష్ణవేణి సంస్థల ఛైర్మన్



సంగని రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ.... తమ స్కూల్ కు సంబందించిన వారాంతపు కార్యక్రమాలు, మాథ్స్ డే, సైన్స్ డే, స్పీడ్ రీడింగ్ సైన్స్ అడ్డా, కంప్యూటర్స్ డే, కలర్ డే, తదితర ఈవెంట్లకు సంబందించిన చిత్రాలతో స్కూల్ క్యాలెండర్ ను రూపొందించామని తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కనున్న
## అనాధలకు దుప్పట్లు పంపిణి

**పెట్రోలింగ్ పోలీసులకు మెడికల్ కిట్లు..**

**సికింద్రాబాద్ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** సిటీలోని పలు ప్రధాన రహదారుల ఫుట్ పాత్ లపై నివసిస్తున్న అనాధలు, అభాగ్యులకు నూతన సంవత్సర 2023



కానుకగా స్కై ఫౌండేషన్ దుప్పట్లను అందచేసింది. దోమలు,చలి నుంచి రక్షణ కోసం రోడ్ల పక్కన నిద్రిస్తున్న వారికి దుప్పట్లను ఇచ్చామని ఆర్గనైజర్స్ తెలిపారు. అలాగే రాత్రుళ్ళు పెట్రోలింగ్ చేసే పోలీసులకు మెడికల్ కిట్లను అందచేశారు. స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని, మెంబర్స్ ప్రవళిక, సుచిత్ర, అఖిల్, జతిన్, ఇర్ఫాన్,హరీష్ పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను
## పాడు చేసిన అడవి పందులు, కోతులు

**మల్లాపూర్ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** కొత్త దామరాజ్ పల్లి గ్రామంలో జవిడి శంకర్ అనే రైతు రెండెకరాల మొక్కజొన్న సాగు చేశారు. మొక్కజొన్న తోటలో రాత్రి



అడవి పందులు పంటను తీవ్రంగా నష్టం చేశాయి. రైతులకు ఎంతో పెట్టుబడి పెడితే కానీ పంట చేతికిచ్చే పరిస్థితులు లేవు. ఇలా అడవి పందులతో కోతులతో పంటగా తీవ్రంగా నష్టపోతున్నారు. దాదాపుగా 50 వేల పంట నష్టం జరిగింది. అప్పు చేసి పంట వేస్తే ఇలా అడవిపందుల దాడితో తీవ్ర నష్టం వాటిలిందని రైతు పేర్కొన్నారు. రైతులకు గత ఐదు ఆరు సంవత్సరాల నుండి అడవి పందులు, కోతులు పంటను తీవ్రంగా నష్టం చేస్తున్నాయి. అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుచున్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకుల అరెస్టు

**భీమదేవరపల్లి డిసెంబర్ 31 (ప్రజామంటలు):** ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని, తెలంగాణ పోలీస్ నియామకాలకు సంబంధించి దేహ ధారుడ్య పరీక్షల్లోని లోపాలు, అవకతవకలను వెంటనే సవరించాలని తెలంగాణ రాష్ట్ర



యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి ఆధ్వర్యంలో శనివారం "ఛలో ప్రగతి భవన్" ముట్టడి కార్యక్రమంలో ప్రగతి భవన్ ముందు పోలీసులు అరెస్టు చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ ఐన వారిలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె శ్రీరంగనాథ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపీకృష్ణ, హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీనవేని రాకేష్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిదురాల సురేశ్ లను గోషామహల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## జనవరి 6,7 తేదీలలో యూనివర్సిటీస్
# ఎంప్లాయిస్ రాష్ట్ర 2వ మహాసభలు

**హన్మకొండ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** కాకతీయ విశ్వవిద్యాలయంలో 2023 జనవరి 6, 7 తేదీలలో సిఐటియు (తెలంగాణ యూనివర్శిటీస్ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్ ) 2వ రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కోరారు. శనివారం కే.యూ. లో ఆకుతోట రాంచందర్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ.... యూనివర్సిటీ ఉద్యోగ కార్మికుల సమస్యలను చర్చించడం కోసం ఈ మహాసభలు వేదిక కానున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల నుండి 250 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, వీటి జయప్రదం కోసం ప్రతీ ఒక్క ఉద్యోగులు, కార్మికులు కృషి చేయాలని ఆయన కోరారు. యూనివర్సిటీలకు గ్రాంట్లు నిధులు ఇచ్చే దానిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తు న్నాయని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వాలు ముందుకు రావడంలేదని ఖాళీ పోస్టులు భర్తీ చేయకుండా విద్యార్థులకు ఏ విధంగా చదువులు చెబుతారని ఆయన ప్రశ్నించారు. యూనివర్సిటీలలో ఉన్న నాన్ టీచింగ్, డైలీ వైస్ పార్ట్ టైం కాంట్రాక్టు ఉద్యోగులు కార్మికులకు గత ఐదు సంవత్సరాలుగా వేతనాలు పెంచడం లేదని తక్కువ వేతనాలతో యూనివర్సిటీ అధికారులు ప్రభుత్వము వెట్టిచాకిరి చేయిస్తుందని ఆయన దుయ్యబట్టారు. మేధావుల కేంద్రాలు అయినటువంటి విశ్వవిద్యాలయాల్లో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని, కనీస వేతనాలు ఈఎస్ఐ పి.ఎఫ్. అమలు కాకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఈ సందర్భంగా రమేష్ విమర్శించారు. రాష్ట్ర మహాసభల్లో ఖాళీ పోస్టుల భర్తీ కనీస వేతనాలు అమలు కార్మిక చట్టాల అమలు కోసం పలు తీర్మానాలు చేస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జే వెంకటేష్లి ముఖ్య అతిథులుగా




పాల్గొంటున్నారని ఈ మహాసభలు జయప్రదం కోసం యూనివర్సిటీ ఉద్యోగులు, కార్మికుల కార్మికులను కోరారు. ఈ సమావేశంలో కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల రవి, మెట్టు రవి, కచ్చకాయల చిరంజీవి, దేశిని రవి, మొగిలి రాజేందర్, సంఘాల రాజు, పల్లం రాజు, ఎస్. శ్రీనివాస్, ఆర్. ప్రభాకర్, నాతోపాటు నాయకులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో వైకుంఠ ఏకాదశి దర్శన ఏర్పాట్లు

**ధర్మపురి డిసెంబర్ 31 (ప్రజామంటలు):** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో వైకుంఠ ద్వారం నుండి స్వామి వారి దర్శనం కొరకు అధికారులు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం ప్రాత: కాలము (ఉదయాత్ పూర్వం) 2:30 గం.లకు శ్రీలక్ష్మీ సమేత యోగ, ఉగ్ర నారసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల మూల విరాట్లకు విశేష క్షీరాభిషేకములు, నివేదన వేదమంత్ర పుషములు, అనంతరం ప్రాతఃకాలమున 4.00 గంటలకు వైకుంఠ ద్వారము ఎదురుగా ఏర్పాటు చేసిన వేదికపై వేంచేపు చేయించి ముప్పురు స్వాములకు ప్రత్యేక పూజలు, సహస్ర నామార్చనలు, నివేదనలు, హారతులు, మంత్ర పుష్పం, వేదఘోష, మహదాశీర్వచనములు, 5.00 గం.లకు మంగళ వాయిద్యముల మధ్యన, వేద మంత్రములతో ధర్మపురి శ్రీ మఠం మఠాధిపతి శ్రీశ్రీశ్రీ పరమహంస పరి వ్రాజకాచార్యులు



సచ్చితానంద సరస్వతి మహా స్వాముల వారు, గుంటూరు కేంద్ర స్థాన విశ్వగురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సద్గురు విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ కరకమలములచే వైకుంఠ ద్వారము తెరిచే కార్యక్రమాలు, 7గంటల నుండి 11వరకు శేషప్ప కళా వేదిక పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గాలి, రాజ గోపురములకు, అన్ని ఆలయములకు విద్యుత్ దీపాలంకరణ, పూలదండలతో అలంకరణ చేశారు. స్థానిక పోలీస్ శాఖ వారి సహ కారంతో పోలీస్ బందోబస్తు, అవసరమగు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దేవస్థానం ఎసి, ఈఓ సంకటాల శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ ఆచార్యత్వంలో, అర్చకులు, సిబ్బంది భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఎస్.కె.ఎల్.ఎన్.ఆర్. కళాశాల వారి ఆధ్వర్యంలో
## గ్రూప్స్ పరీక్షకు సంబంధించి ఉచిత బుక్స్ పంపిణీ

**మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్**

**జగిత్యాల 31 డిసెంబర్ (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని ఎస్ కె ఎల్ ఎన్ ఆర్ బిఈడి కళాశాల వారి ఆధ్వర్యంలో గ్రూప్స్ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఉచిత బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ%ొ%. మీ ముందు చాల ఆప్షన్స్ ఉన్నాయి. జాతరల కొలువులకు నోటిఫికేషన్లు ఇస్తుంది మన తెలంగాణ ప్రభుత్వం. కష్టపడి మాత్రమే కాదు, ఇష్టపడి చదవండి. మీరు చదువు మీద కాన్సంట్రేషన్ పెట్టండి. కొద్ది రోజులు ఫోన్లు పక్కన పెట్టండి. మీరు చదువు మీద కాన్సంట్రేషన్ పెట్టండి. మీరంతా అదృష్టవంతులు. యువత తల్చుకుంటే కానిదంటూ ఏమి లేదు. ముందు భయాన్ని మర్చిపోండి. నాతో అవుతుందా, నాకు వస్తుందా అనే అనుమానం తీసెయ్యండి. నేను చదువుతే నాకు ఎందుకు రాదు అనే ఆలోచన మీ మైండ్లో పెట్టుకోండి. మేము చదుకునే సమయంలో నోటిఫికేషన్ల కోసం ఎదురు చూసే వాళ్ళము. కానీ, మీకు ఆ ఎదురు చూసే అవకాశం లేదు. మీ తల్లిదండ్రులు కన్నా కలలు సాకారం చెయ్యండి అంటూ ఆశావహ దృక్పథంను మెండుగా నింపారు. ఈ కార్యక్రమంలో





కళాశాల చైర్మన్ యంవి నరసింహారెడ్డి, కరస్పాండెంట్ కె. వేణుగోపాల్, ప్రిన్సిపాల్ హర ఓం ప్రసాద్, అధ్యాపకులు తిరుపతి, రాజేంద్రప్రసాద్, రవీందర్, లక్ష్మి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తల సమస్యలపై
## మంత్రి హరీశ్ రావుకు వినతిపత్రం

**జనగామ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** రాష్ట్ర వైద్య ఆరోగ్య,ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను



వారి నివాసంలో టీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు జి. రాంబాబు ఆధ్వర్యంలో పలు రకాల న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘము (ఆశ) రాష్ట్ర అధ్యక్షురాలు రావుల సంతోష,రాష్ట్ర నాయకురాలు మైముద, కార్యదర్శి శ్రీదేవి, జనగామ జిల్లా కార్యదర్శి శోభ కలిసి ఆశ కార్యకర్తల సమస్యలైన ఆశ లకు ఫిక్స్ వేతనం 15, 000 రూపాయలు, ఏ.ఎన్.ఏం. అర్హత ఉన్న ఆశలకి ఏ.ఎన్.ఏం. ఉద్యోగాలలో అవకాశం కల్పించాలని, హెల్త్ కార్డు, ఇన్సూరెన్స్, పెన్షన్ ఆశలకి వర్తించేలా చేయాలని, ఖాళీగా ఉన్న ఆశ పోస్టుల లో కొత్తవారితో భర్తీ చేయాలని,పెండింగ్ పి.ఆర్.సి త్వరగా ఇవ్వాలని,ఆశలకి ప్రింటింగ్ రికార్డ్స్ ఇవ్వాలని కోరారు. న్యాయమైన కోరికలు విన్న మంత్రి సానుకూలంగా స్పందించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించేలా చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

### గొల్లపల్లిలో అయ్యప్పస్వామి
## భక్తుల నిరసన, ధర్నా

**గొల్లపల్లి డిసెంబర్ 31 (ప్రజామంటలు):** విశ్వహిందూ పరిషత్ గొల్లపల్లి నగర శాఖ మరియు అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో చిల్వాకోడూరు గ్రామం నుండి గొల్లపల్లి వరకు అయ్యప్ప నామస్మరణతో బైక్ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం గొల్లపల్లి





ధర్మారం ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈనెల 29న ఒక సభలో భైరి నరేష్ అనే వ్యక్తి భారత నాస్తిక జిల్లా అధ్యక్షుడు హిందూ దేవుళ్లను ముఖ్యంగా అయ్యప్ప స్వామిని కించపరిచే విధంగా మాట్లాడంపై అయ్యప్ప స్వామి భక్తులు హిందూ బంధువులు విశ్వహిందూ పరిషత్ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ వరకు పాదయాత్రగా వెళ్లి ఎస్సై దత్తాత్రికి ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే వారిపై కఠిన చర్యలు, పిడి యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ విభాగం, మండలంలోని చిల్వా కోడూర్, గొల్లపల్లి, లక్ష్మిపూర్, గుంజపడుగు, దమ్మన్న పేట, అబ్బాపూర్, అయ్యప్ప స్వామి భక్తులు, హిందూ బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్పస్వామి, హిందూ దేవుళ్ళ
## గురించి అనుచిత వ్యాఖ్యలు

**ఎల్కతుర్తి డిసెంబర్ 31 (ప్రజామంటలు):** ఎల్కతుర్తిలో చేసిన హిందువుల మనోభావాలను కించపరిచే విదంగా మాట్లాడిన భైరి నరేష్ అనే ద్రోహిని వెంటనే అరెస్టు చేసి పిడి యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి గారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ధర్నా (రాస్తారోకో) చేసి స్థానిక పోలీస్టేషన్లో



పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జనగాని కిష్టయ్య, దామెరా గ్రామ ఎంపిటిసి గొర్రె అదం, మండల పార్టీ ఉపాధ్యక్షులు చిదురాల వెంకటేష్, యార సదానందం, కిసాన్ మోర్చా నాయకులు ఎర్రోళ్ల రాజు, మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు స్వాతి, నాంపల్లి మమత, నాంపల్లి అశోక్, డాక్టర్ దేవేందర్ రెడ్డి, నార్లగిరి వెంకటేష్, కడారి సురేందర్, పూజారి రవీందర్, అంచనగిరి వెంకట్ , పాటి భగవాన్ గౌడ్, అర్జున్, ఇంకా అయ్యప్పస్వాములు తదితరులు పాల్గొన్నారు.

### చిలకలగూడ సీ.ఐ.కి 'జీడీఎక్స్' న్యూ ఇయర్ విషెస్

**సికింద్రాబాద్ డిసెంబర్ 31 ( ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో సెక్యూరిటీ, శానిటేషన్ కాంట్రాక్ట్ పనులు నిర్వహిస్తున్న జీడీఎక్స్ కంపెనీ ప్రతినిధులు శనివారం చిలకలగూడ ఎస్.హెచ్.వో, సర్కిల్



ఇన్స్పెక్టర్ నరేశ్ ను కలిసి నూతన సంవత్సర 2023 శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జీడీఎక్స్ ప్రతినిధి కె. రవికుమార్, మేనేజర్ బి. బాబురావు, సెక్యూరిటీ ఇంచార్జీ బి. శివాజీ, సూపర్ వైజర్ కె. కార్తీక్ లు సీఐ కి పుష్పగుచ్ఛం అందచేశారు.







# కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి!

గతాన్ని నెమరేసుకుంటూ..భవిష్యత్‌ను ఊహించుకుంటూ.. వర్తమానంలో సాగితేనే జీవితం. మనమంతా కొత్త ఏడాదికి స్వాగతిస్తున్న వేళ అన్ని రంగాల్లోనూ అవలోకనం చేసుకోవాల్సిందే. వ్యక్తులుగా.. కుటుంబాలుగా.. గ్రామాలుగా.. రాష్ట్రం..దేశంగా ఏ మేరకు మన లక్ష్యాలను చేరుకున్నామో ఆత్మావలోకనం చేసుకోవడం అవసరం. రాజకీయ నాయకులకు ఇది మరింత అవసరం. ఎడాపెడా హామీలు ఇచ్చి..అబద్దాలతో కాలం గడపకుండా నేలమీద నడవాలి. తమ కాలంలో కనీసం ఓ మంచి పని చేశామా అని ఆలోచన చేయాలి. ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చామన్నాది చూసుకోవాలి. తమవల్ల గ్రామాల్లో, పట్టణాల్లో మార్పులు వచ్చాయా లేదా అన్నది చూసుకోవాలి. ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వకుండా...అభివృద్ధికి ఏం చేయాలో నేతలంతా ఆలోచన చేయాలి. ప్రజలను భాగస్వాములను చేయాలి. అలాకాకుండా నిరంకుశంగా సాగితే నేతలు కాలగర్భంలో కలసిపోక తప్పదు. కాలచక్రం గిర్రున తిరిగిపోతోంది. 2022 సంవత్సరం కాలగర్భంలో కలిసిపోబోతున్న వేళ రాజకీయనేతలు.. ఈ దేశం కోసం మనం పాటుపడుతున్నామా.. లేక మనకోసం..మన అభివృద్ధి కోసం పాటుపడుతున్నామా అన్నది ఆత్మపరిశీలన చేసుకోవాలి. గతానికి వీడ్కోలుకు పలుకుతూనే కొత్త సంవత్సరానికి ఆనందంగా స్వాగతం చెప్పాల్సిన సమయమిది. లాక్‌డౌన్లు, కరోనా వేవ్‌ల దెబ్బకు 2021లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ తల్లకిందులయ్యాయి. 2022లో నెమ్మదిగా పుంజుకుంటున్న దశలో పులిమీద పుట్రలా రష్యా–ఉక్రెయిన్ యుద్ధం వచ్చిపడింది. దీంతో పలుదేశాల్లో ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. కొత్త ఏడాదిలో కూడా పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదని.. ప్రపంచం ఆర్థిక మాంద్యం ముప్పు ముంగిట ఉందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2023లో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి రేటు 2.7శాతం మేర పడిపోతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) అంచనా వేస్తోంది. ద్రవ్యోల్బణం కట్టడికి అన్ని దేశాల రిజర్వు బ్యాంకులు తీసుకుంటున్న, తీసుకోబోయే నిర్ణయాలు.. చైనాలో కరోనా విశ్వరూపం పర్యవసానాలు.. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ముడిచమురు ధరలు.. ఈ మూడే 2023లో ఆర్థిక మాంద్యం ముప్పు ఉండేదీ లేనిదీ నిర్ణయించే కీలక అంశాలని ఆర్థిక నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మాంద్యం వచ్చినా రాకున్నా.. కొత్త ఏడాదిలో ఆర్థిక వృద్ధి గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంత నెమ్మదిగా ఉంటుందని వారు అంచనా వేస్తున్నారు.ఈ పర్యాయానికి ఎన్డీయే సర్కార్ 2023లో పెట్టబోయేదే ఆఖరు పూర్తిస్థాయి బడ్జెట్ కానుంది. 2024 ఎన్నికల సంవత్సరం కాబట్టి ఓటాన్ అకౌంట్ మాత్రమే ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది. 2023లో నాలుగు కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు.. 2024లో సార్వత్రిక ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఈ ఏడాది బడ్జెట్‌లో మోదీ సర్కారు పేద, మధ్య తరగతిపై కనికరం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆదాయపన్ను పరిమితిపై వేతన, మధ్యతరగతి జీవులు భారీ ఆశలే పెట్టుకున్నారు.



ఆదాయపన్ను పరిమితిని ప్రస్తుతమున్న రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంచాలని ఏటా విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఏటా కోటి ఉద్యోగాల మాట మరిచారు. వ్యవసాయ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్నా జరగలేదు. దేశీయంగా ధరలు పెరుగుతున్నాయి. వైద్యఖర్చులు సామాన్యులు భరించలేక పోతున్నారు. ప్రయాణాల ఖర్చులు కూడా పెరిగాయి. అభివృద్ధి చెందిందని అంటుంటే ప్రజల జీవితాల్లో కనీస మార్పు అయినా కానరావాలి. కానీ అలాంటి మార్పులేవీ గోచరించడం లేదు. ఎన్నికల చుట్టూ రాజకీయాలను నడపడం మానుకోవాలి. ఇకపోతే ప్రధానంగా దేశంలో యువత నిరాశతో ఉంది. వారికి భరోసా కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్రాలపై ఉంది. చిన్న,మధ్య తరహా పారిశ్రామిక రంగాలను ఊపిరాడకుండా చేయడం వల్ల అసమానతలు పెరుగుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వాలు అనుసరిస్తున్న తప్పుడు విధానాలు కూడా దీనికి కారణం. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు చేసే ఉత్పత్తుల స్థానాన్ని బడా పరిశ్రమల ఉత్పత్తులు ఆక్రమిస్తాయి. అవే సరుకులు చిన్న పరిశ్రమల్లో గనుక తయారైతే, వాటిని తయారు చేయడానికి ఎక్కువమంది కార్మికులు అవసరం అవుతారు. వాటిని ఇప్పుడు బడా పరిశ్రమల్లో ఉత్పత్తి చేస్తున్నారు గనుక తక్కువ మంది కార్మికులు సరిపోతారు. ఈ వ్యత్యాసాన్ని గుర్తించి సర్దుబాటు చేయాలి. ఇకపోతే ప్రజల కొనుగోలుశక్తిని మరింత దెబ్బ తీస్తుంది. అందువలన పారిశ్రామిక సరుకుల డిమాండ్ మరింత తగ్గుతుంది. ధరల పెరుగుదల కూడా మార్కెట్లో మారకం సాగడం లేదు. బంగారం ధరలపైనా అదుపు ఉండడం లేదు. గ్రామీణ పేదల ఆదాయాలు తగ్గడానికి గల కారాణాలను విశ్లేషించాలి. పట్టణాల్లో పొట్టకూటికోసం వలసలు పెరుగుతున్నాయి. అలాగని వారి ఆదాయాలు ఏమాత్రం పెరగడం లేదు. గ్రామీణ పేదరికం పెరిగితే ఆర్థిక వ్యవస్థ కూడా చిన్నాభిన్నం కాగలదు. ఇప్పుడు జరుగుతున్నది అదే. పనులు లేకపోతే అక్కడివారు పట్టణాలకు వలసలు వస్తారు. గ్రామాల్లో వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహం దక్కాలి. కొనుగోలు శక్తి తగ్గితే పారిశ్రామిక సరుకుల డిమాండ్ తగ్గిపోయి మాంద్యం పెరుగుదలకు దోహదం అవుతుంది.

ఇలా పడిపోవడానికి కోవిడ్ లాక్‌డౌన్ కారణం అంటూ ఇప్పటికీ సాకులు చూపించడం సాధ్యం కాదు. సమస్యలన్నీ గొలుసుకట్టుగా ఉన్నాయి. పాలకుల విధానాలు మారితేనే సమస్యలు మారు తాయి. కొత్త సంవత్సరంలో ప్రాధామ్యాలు మారాలి. నాయకుల విధానాలు మారాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలి. నాయకులకు జై కొట్టడం, తాయిలాలు పుచ్చుకోవడం మానాలి. సమస్యలపై నిలదీసే తత్వం అలవర్చుకోవాలి. అన్యాయాలను ఎదుర్కోవాలి. అప్పుడే మన ఆర్థిక విధానాలు మారుతాయి. విద్యావైద్య రంగాలతో పాటు, గ్రామీణ ఆర్థికరంగం పురోగమించేలా పాలకుల ప్రణాళికలు, అమలు ఉండాలి. అప్పుడే దేశం కొత్తగా ముందుకు అడుగువేయగలదు. కొత్త సంవత్సరంలో అయినా పాలకులు, ప్రజలు తమ ఆలోచనలు మార్చుకోకుంటే గండాలను గట్టెక్కడం సాధ్యం కాదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

“ప్రజా మంటలు” తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, “నేటి కథ” శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## నల్ల పిల్లి - తెల్ల పిల్లి మధ్యలో చారల పిల్లి

ఒక ఊరిలో నల్ల పిల్లి తెల్ల పిల్లి స్నేహంగా ఉండేవి. అవి చక్కగా ఆడుకుంటూ కబుర్లు చెప్పుకుంటూ గడిపేవి. ఇళ్లకు ఆహారం కోసం వెళ్లేటప్పుడు కూడా ఎటువంటి గడిబిడి చేయకుండా ఆ ఇంటి యజమానులు అందజేసే ఆహారాన్ని మాత్రం తీసుకుని, కలిసి తినేవి. ఇంటి వాళ్లకు ఎటువంటి ఇబ్బంది కలగజేసే వి కావు. అందుకే ఆ గ్రామంలో నల్ల పిల్లిని తెల్ల పిల్లిని ఆ గ్రామం వారు ముద్దుగా చూసుకునేవారు. ఒక చారల పిల్లికి తెల్ల పిల్లి నల్ల పిల్లి తో స్నేహం గా ఉండడం నచ్చలేదు. ఆ తెల్ల పిల్లి తనకు దగ్గర బంధువు కూడా. అందుకే తెల్ల పిల్లి తో”నీవు నల్ల పిల్లి తో స్నేహంగా ఉండడం సరికాదు. నువ్వు తెల్ల



రంగు తో ముద్దుగా ఉం టావు. నల్ల రంగుతో నల్ల పిల్లి అందవిహీనంగా ఉంటుంది. దానితో నీకెందుకు స్నేహం. నాతో స్నేహంగా ఉండు. నల్ల పిల్లి స్నేహాన్ని వదిలిపెట్టు, లేకపోతే నీ సంగతి మీ అమ్మతో చెబుతా”అంటూ బెదిరించింది. తెల్ల పిల్లి”నీ బెదిరింపులకు నేను భయపడను. నల్ల పిల్లి తో నేను స్నేహంగా మెలుగుతాను. నా స్నేహం, నా ఇష్టం”అంటూ ఘాటుగానే సమాధానం చెప్పింది.

చారల పిల్లి దురుసు స్వభావం కలది. ఏ ఇంటికి వెళ్లిన, ఆ ఇంటి వారి కళ్ళుగప్పి వంటింట్లోకి దూరి, పాలు దొంగతనంగా తాగడం, వారు వండిన పదార్థాలు తినడం చేసేది. అందుకే ఏ ఇంటివారు చారల పిల్లిని చూసినా దాన్ని తరిమేవారు.

నల్ల పిల్లిని తెలపిల్లిని మాత్రం చక్కగా ఆదరించేవారు. అది కూడా చారల పిల్లికి కంటగింపు అయింది. అందుకే నల్ల పిల్లి నుండి తెల్ల పిల్లిని విడదీయాలని పథకం పన్నింది. తెల్ల పిల్లి, చారల పిల్లి మాటలు దిక్కరించడంతో చారల పిల్లి , తెల్ల పిల్లి తల్లి దగ్గరకు వెళ్ళింది. తెల్ల పిల్లి తల్లితో”నల్ల పిల్లి తో, నీ బిడ్డ తెల్ల పిల్లి స్నేహంగా తిరుగుతున్నది. తెల్ల పిల్లికి నల్ల పిల్లి తో స్నేహం ఎందుకు? నాతో స్నేహంగా ఉండమని చెబితే దిక్కారముగా మాట్లాడింది, నువ్వే ఎలాగైనా చెప్పి నల్ల పిల్లి స్నేహము మాన్పించు”అని నల్ల పిల్లి గురించి లేనిపోని మాటలు చెప్పి తెల్లపిల్లి తల్లి మనసును చారల పిల్లి మార్చింది.

తెల్ల పిల్లి ఇంటికి రాగానే తల్లి”నువ్వు నల్ల పిల్లి తో తిరగడం బాగులేదు. ఇకపై నల్ల పిల్లి స్నేహాన్ని వదిలిపెట్టు. ఈచారల పిల్లి తో స్నేహంగా మెలుగు. నల్ల పిల్లి తో స్నేహం వదులుకోకపోతే నీ మొఖమే నాకు చూపించకు”అని గట్టిగా చెప్పింది. తెల్ల పిల్లి తల్లితో”అమ్మ! నల్ల పిల్లి చాలా మంచి స్వభావం కలది. దానితో ఉంటే నాకు ఎటువంటి ఆపద రాదు. ఈ చారల పిల్లి తో స్నేహం

ఆపదలమయం. నేను చారల పిల్లి తో స్నేహంగా ఉండను. నల్ల పిల్లి తో స్నేహంగా మెలుగుతా”అని చెప్పింది.”అలా అయితే నువ్వు నా మొఖమే చూడకు”అని తల్లి మూర?ముగా అనడంతో చేసేది లేక తెల్ల పిల్లి”నల్ల పిల్లి స్నేహం మాని,చారల పిల్లి తో స్నేహంగా ఉంటానని”తల్లికి మాటిచ్చింది.

నల్ల పిల్లి తో కూడా తెల్ల పిల్లి ఈ విషయము చెప్పి”మిత్రమా! క్షమించు , నీతో తిరగకపోయినా నీవు నా స్నేహితుడవే”అని సెలవు తీసుకుంది.

తల్లి మాట కాదనలేక చారల పిల్లి తో తిరగసాగింది. నల్ల పిల్లి కి చాలా విచారం కలిగింది. అయినా బాధను అనుచుకొని ఒంటరిగా తిరగసాగింది. నల్లపిల్లి మంచి స్వభావం కలది కాబట్టి ఆ ఊరిలో వారు చక్కగా ఆహారాన్ని ఇచ్చేవారు. తన ఆహారం తినేటప్పుడు తన మిత్రుడిని తలచుకొని బాధపడే ది.

చారల పిల్లి దొంగ స్వభావము కలదు కాబట్టి, తెల్ల పిల్లి దానితో స్నేహంగా ఉండడం వలన ఊరిలోని వారు చారల పిల్లిని తరిమేవారు. తెల్ల పిల్లి కూడా దానితో పరుగులు పెట్టేది. తల్లికి తెల్ల పిల్లి “చారలు పిల్లితో ఉండడం వలన ఊరిలోని వారు నన్ను కూడా చీదరించుకుంటున్నారని , నల్ల పిల్లి తో ఉండేటప్పుడు చక్కగా ఆదరించే వారని” చెప్పింది. అయినా తల్లి బుర్రకు తెల్ల పిల్లి బాధ అర్థం కాలేదు.

ఒకరోజు ఒక ఇంటిలో వంటగదిలోకి చారల పిల్లి దొంగతనంగా దూరింది, దాంతోపాటు తెల్లపిల్లి కూడా ఉంది. అది గమనించిన ఇంటి యజమాని ఒక దుడ్డు కర్ర తీసుకొని రెండు పిల్లులను తరుముతూ, దుడ్డు కర్ర విసిరాడు. అది తెల్ల పిల్లి కాలికి తగిలింది. కాలికి దెబ్బ తగిలి గాయంతో కుంటు కుంటూ తల్లి దగ్గరకు వచ్చింది. కాలి గాయంతో

### రచయితలకు మనవి

“ప్రజా మంటలు “ తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రచురించే కథలు, ప్రధానంగా పిల్లల కొరకు ఉద్దేశించబడినవని గమనించగలరు. కథలోని భాష, సంభాషణలు సరళమైన తెలుగులో నీతి వంతమైనవిగా ఉండలాలని కోరుతున్నాం. వాక్యాలు చిన్నవిగా, సంభాషణల రూపంలో ఉంటే మంచిది. అలాగే, ఈ కథలను యూట్యూబ్ లో పెట్టాలని నిర్ణయించాం. త్వరలో యూట్యూబ్ లో పిల్లలకథల కొరకు ఒక ప్రత్యేక చానల్ ను ప్రారంభించనున్నాం. అందుకు అర్హమైన కథలను ఎంచుకొని, తగిన అవసరమైన మార్పులు చేయడం జరుగుతుంది. యూట్యూబ్ లో పెట్టిన విషయం,ఆయా కథా రచయితలకు తెలియజేస్తాం.

ఈ విషయం గమనించి, కథలను అందమైన తెలుగులో సరళంగా, చిన్న చిన్న వాక్యాలతో, సంభాషణలుగా రాసి పంపాల్సిందిగా కోరుతున్నాం. కథల ప్రచురణ కొరకు కనీసం పది, పదిహేను రోజుల సమయం పట్టవచ్చు. చిన్న కథలు, వస్తు ప్రాధాన్యమైన వాటిని తొందరగా ప్రచురించే అవకాశం ఉందని గ్రహించి, సహకరించగలరు.

-సంపాదకులు.

వచ్చిన తెల్ల పిల్లిని చూసి తల్లి మనసు ఆందోళన చెందింది. ”ఏమయిందని”అడిగింది. చారల పిల్లి దొంగ స్వభావం వలన ఇలా జరిగిందని తల్లితో అసలు విషయం చెప్పింది తెల్ల పిల్లి.

“నీ మాటలు వినకుండా, చారల పిల్లి తో స్నేహంగా ఉండమని చెప్పి చాలా తప్పు చేశాను. నేను చేసిన తప్పుకు నువ్వు శిక్ష అనుభవిస్తున్నావు. నేను చారల పిల్లి మాటలమాయలో పడి నిన్ను చాలా బాధ పెట్టాను. చెడ్డవారితో సావాసం ఎప్పుడైనా ముప్పు తెచ్చును. నా మాటను గౌరవించి నీవు నీ స్నేహితుడిని వదులుకొని, చాలా ఇబ్బందులు పడ్డావు. ఇకపై నీవు చారల పిల్లి తో స్నేహం గా ఉండనక్కరలేదు. నల్ల పిల్లి తో స్నేహంగా ఉండి ఆనందంగా జీవించు”అని తెలపిల్లితో అంది.

తెల్ల పిల్లికి చాలా ఆనందం కలిగింది. కాళ్ళ గాయము బాధ పెడుతున్న లెక్కచేయకుండా, పరుగు పరుగున తన మిత్రుడు నల్ల పిల్లి దగ్గరికి వెళ్లి జరిగిన విషయం చెప్పి, క్షమించమని వేడుకుంది. నల్ల పిల్లి నవ్వుతూ తాను తెచ్చిన ఆహారం తెల్ల పిల్లికి అందిస్తూ ఆ రోజు నుంచి మరల స్నేహంగా మెలగసాగాయి.

- మొర్రి గోపి
కవిటి, శ్రీకాకుళం జిల్లా
8897882202

## కాంగ్రెస్‌కు సవాల్‌గా కొత్త యేడాది

కాంగ్రెస్ పార్టీకి గత ఏడాది మిణుకుమిణుకు అన్నట్లుగా పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. అయితే కొత్త ఏడాది అసలు సవాల్ విసరబోతున్నది. హిమాచల్ ఎన్నికల్లో మాత్రమే ఆశాజనకంగా ఉంది. అక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేయటమన్నది కొత్త ఉత్సాహాన్ని నింపింది. వరుసగా రెండుసార్లు సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయూ కూటమి గెలుపుతో ఇప్పటికే దయనీయ పరిస్థితికి చేరిన కాంగ్రెస్కు.. కొత్త ఏడాది సవాల్‌గా మారననుంది. తదుపరి సార్వత్రిక ఎన్నికలు జరిగేది వచ్చే ఏడాదే అయినా, దానికి కావాల్సిన పూర్వరంగం అంతా ఈ ఏడాదే 9 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల రూపంలో ఏర్పడబోతోంది. తొమ్మిది రాష్ట్రాల్లో నాలుగు కాంగ్రెస్‌కు అత్యంత కీలకమైనవి. కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. వీటిలో.. దక్షిణాదిన బీజేపీ అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి సానుకూల పవనాలు వీస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోనూ శివరాజ్‌సింగ్ చౌహాన్ సర్కారుపై ఉన్న వ్యతిరేకతపై కాంగ్రెస్ ఆశలు పెట్టుకుంది. బీజేపీ కూడా ప్రభుత్వ వ్యతిరేకతను తప్పించుకునేందుకు ఎత్తులు వేస్తోంది. ఛత్తీస్‌గఢ్‌లో 2018 తర్వాత వచ్చిన ఐదు ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులే గెలిచారు. ఆ రాష్ట్ర సీఎం బాఘెల్ ఇటీవలే 3 కొత్త జిల్లాలు ప్రారంభించి అక్కడ రూ.900 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టారు. ఆ రాష్ట్రంలో మరోసారి గెలుపుపై కాంగ్రెస్ భరోసాతో ఉంది. మిగిలింది.. అతి పెద్ద రాష్ట్రాల్లో ఒకటైన రాజస్థాన్‌లో అంతర్గత కుమ్ములాటుల తీవ్రంగా ఉన్నాయి. అక్కడ అశోక్ గెహ్లాట్ తీరు కాంగ్రెస్‌కు తలనొప్పిగా మారింది. అక్కడ కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాలతో.. సీఎం అశోక్ గహ్లోత్, సచిన్ పైలట్ వర్గాల మధ్య ఘర్షణతో సతమతమవుతోంది. బీజేపీ ఈ అంశంపైనే ఆశలు పెట్టుకుని ఎన్నికలకు సిద్ధమవుతోంది. ఈ రాష్ట్రాలతో పాటు.. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం, తెలంగాణ రాష్ట్రాలకు, 2018 నుంచి రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్ము, కశ్మీర్‌కు 2023లో ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఏ మేరకు ఆయా రాష్ట్రాల్లో విజయం సాధిస్తారన్నది చూడాలి. ఇకపోతే రాహుల్ జోడో యాత్రతో దేశంలో కాంగ్రెస్‌కు అనుకూలంగా మారిందన్న భావనలోనూ ఉంది. మొత్తంగా కొత్త ఏడాది సవాళ్లను కాంగ్రెస్ ఎలా ఎదుర్కొంటుందన్నది చూడాలి. రాహుల్ నాయకత్వం ఏ మేరకు పనిచేస్తుందన్నది కూడా ముఖ్యమే.

## పరమ పవిత్రం... వైకుంఠ ఏకాదశి

అనంతమైన కాలం భగవత్ స్వరూపం. ప్రాచీనులు కాలాన్ని నాలుగు ప్రమాణాలతో సూచించారు. “మాస చతుర్థా... సావన: సౌర చాంద్రో నాక్షత్ర ఇతి” అని నిర్ణయ సింధులో పేర్కొబడింది. సావనము, సౌరము, చాంద్రము, నక్షత్రము ద్వారా గణించడం పరిపాటి. చైత్ర వైశాఖ మాసములు, ప్రతిపద విదియాది తిథులు చాంద్రమానం ప్రకారం లెక్కిస్తారు. చాంద్రమానం ప్రకారం పౌర్ణమి నాడు చంద్రుడున్న నక్షత్రాన్ని బట్టి మాస నిర్ణయం చేయగా, సూర్యుడు ఒక్కొక్క రాశిలో ప్రవేశించి ఉండే నెల రోజులు సౌరమానం ప్రకారం మాసంగా గణిస్తారు. సౌర మాన మాసాలు ఆయా ఇంగ్లీషు తేదీలను పోలి, అధికంగా ఆయా తేదీలలోనే వస్తాయి. అందుకే తమిళులకు ఏప్రిల్



14ననే మేషారంభమై సంవత్సరాది వస్తుంది. నాగర ఖండ ఆధారంగా “రవే: సంక్రమణం రాశౌ సంక్రాంతి రిధి కథ్యతే”.

ఒక్కొక్క మాసము ఒకొక్క సంక్రాంతిగా చెప్ప బడుతుంది. మకర సంక్రాంతి జనవరి 14 నుండి కర్కాటక సంక్రాంతి జూలై 16వరకు ఉత్తరా యణం, తదాది మరల మకర సంక్రాంతి వరకు దక్షిణాయనంగా చెప్పబడింది. సౌర కాలమానం ప్రకారం ధనుస్సంక్రమణమైన మాసం దేవతలకు ఉష్ణకాలం. “బ్రాహ్మీ ముహూర్తే బుద్ధేత ధర్మారౌ చాను చింతయేత్” అని స్మఅతి చెపుతున్నది. దేవతలకు ధనుర్మాసం బ్రాహ్మీ ముహూర్త కాలం. మహా విష్ణువు ఆషాఢం మొదలుకుని, కార్తీకం వరకు నిద్రించి, సూర్యుడు ధనుర్రాశిలో ప్రవేశించాక, విష్ణు సంబంధ శ్లోకాలచే మేల్కొలిపి అరుణోద యంలో ఉష్ణకాల షోడశోపచార పూజలు చేసి, పులగం – పొంగలి – శర్కర నివేదించాలి. నిర్ణయ సింధు కారుని ప్రకారం ఉదయానికి పూర్వం నాలుగు ఘడియలు, ఘడియ అనగా ఇరువై నాలుగు నిమిషాలు – గంటన్నరపై ఆరు నిమిషాలకు పూర్వము అరుణోదయం అగును. ధనుర్మాసము సౌరమానము యొక్క ప్రామాణికానుసారము కాగా, శుక్ల ఏకాదశి చాంద్రమాన మైన తిథి. ప్రతి మాసమునందలి ఏకాదశులు ఎంతో పవిత్రమైనవి. “గఅహాస్థో బ్రహ్మచారీ చ ఆహితాగ్నిస్థ థైవచ్ఛ ఏకాదశ్యాంశ భుంజిత పక్ష యోరుభయోరపి” అని అగ్ని పురాణాదులు వివరిస్తున్నాయి. గఅహస్తులకు, బ్రహ్మచారులకు, నిత్యాగ్ని హొత్రులకు నైమిత్తిక కర్మగా ఉపవాసాద్యాచరణము విధించబడినది. ఇట్టి ఏకాదశి విష్ణు మూర్తికి అత్యంత ప్రీతికరమైన దివసము కావునే ఏకాదశి హరి వాసరముగా కొనియాడబడుచున్నది. అందు సౌరమానము నందలి ప్రశస్తమైన ధనుర్మాసంలో వచ్చే శుక్ల పక్ష ఏకాదశి (మార్గ శీర్షము లేక పుష్య మాసం) వైకుంఠ ఏకా దశి గా పిలువ బడుచున్నది. సూర్య చంద్రులు నేత్రములుగా కలిగిన వైకుంఠ వాసునికి సౌర, చాంద్రమానాలలో ప్రశస్తమైన ధనుర్మా శుక్ల పక్ష ఏకాదశి అత్యంత ప్రీతికరమైనది. “ధనూరాశి స్థితే సూర్యే శుక్ల ఏకాదశి తిథౌబీ త్రింషత్ కోటి స్ణ సాకం బ్రహ్మ వైకుంఠ మాగత్య పాలస్యేనని పీడిత్ణా సురగణ్ణా వైకుంఠలోకం యయ్ణు ద్వారే తత్ర విషాదభావ మనసా సూక్మర్ హరిం తుష్టువ్ణ శుక్లె శ్ణీ హరి వాసరే ప్రభాత సమయే భానౌ ధన్ణు సంస్థితే, తేభ్యోదాత్ సుఖ దర్శనం కరుణయా నారాయణో మాధవ్ణ”... రావణుని బాధలను తాళలేని దేవతలు బ్రహ్మను ఆశ్రయిం పగా....ఆ దేవుడు ధనుర్మాస శుక్ల ఏకాదశి దిన మున దేవతలందరితో వైకుంఠమును చేరి, హరి వాసరమునందు దేవతలు విషాద భావ మన స్కులై శ్రీహరిని వేదోక్తంగా స్తుతించగా, వారికి శ్రీహరి సుఖ దర్శనమును కలుగజేసెనని వివరిం చబడినది.

శ్రీప్రశ్న సంహిత (5) నందు గల ఐతి హ్యము ననుసరించి మధు కైటభులను భగవా నుడు సంహరించినపుడు వారు దివ్య రూపధారులై దివ్య జ్ఞానము పొందగా, బ్రహ్మాదులెవరైనను నీలోకము వంటి మందిరమును నిర్మించి, ఏకాదశి దినోత్సవమును గావించి, నిన్ను నమస్కరించి ఉత్తర ద్వార మార్గమున సమీపింతురో వారికి వైకుంఠ ప్రాప్తి కలుగునట్లు దీనిని “మోక్షోత్సవ దినము” గా వరమిచ్చినట్లు తెలియుచున్నది. ముక్కోటి దేవతల బాధలను నివారించినందున “ముక్కోటి ఏకాదశి” గాను, వైకుంఠ దర్శనము కలిగించునది కనుక “వైకుంఠ ఏకాదశి” గాను, భగవద్దర్శనము చేయు పవిత్ర దినమైనందున “భగవదవలోక దివసము”గా కొనియాడ బడుచున్నది. ధనుర్మాస ఏకాదశి కొన్నిసార్లు మార్గశిర మాసమందు, మరికొన్ని మారులు పుష్యమాస మందు రావడం చేత రెండు మాసాల శుక్ల ఏకాద శులు ప్రశస్తములైనవే. మార్గశిరమాస ఏకాదశిని “మోక్షైకాదశి” అని, పుష్యమాస ఏకాదశిని “పుత్రదైకాదశి, రైవత మన్వాది దినమ”ని పిలుస్తారు. శుక్ల ఏకాదశి నాడు సూర్యుని నుండి వెలువడిన పదకొండవ కళ చంద్రుని చేరుతుండగా, బహుళ ఏకాదశి నాడు చంద్రుని నుండి పదకొండవ కళ సూర్య మండలాన్ని చేరుతుంది.

కఋతయుగంలో చంద్రవతీ నగరాన్ని ఏలిన మురుడనే రాక్షస సంహార సమయాన, విష్ణు దేహం నుండి ఉత్పన్నమైన స్త్రీమూర్తియే ఏకాదశి కనుక ఏకాదశికి అధిదేవతయైన ఏకాదశీదేవి మహా విష్ణు అంశయే. సూర్యుడు ధనురాశిపై నుండగా వచ్చిన తొలి ఏకాదశి (వైకుంఠ పుణ్యది నాన తన దివ్యమంగళ రూపంతోవైకుంఠ ద్వారం వద్ద దేవతలకు శ్రీమహావిష్ణువు దివ్యదర్శనం గావించిన సంద ర్భంగా, కోటి తేజోమూర్తిని దర్శిం చిన బ్రహ్మాది దేవతలు, సనకసనందాది మునులు, “పశ్యన్ నిముష మాత్రేన కోటి యజ్ఞంఫలం లభేత్” అని వచించినట్లు బ్రహాండ పురాణంలో వర్ణించబడింది. ఈపవిత్రదినాన ఆలయాలలో ఉత్తర ద్వారంవద్ద సూర్యోదయానికి పూర్వమే స్వామి దర్శనం చేసుకోవడం సత్సాంప్రదాయం.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## తగ్గుతున్న పారిశ్రామికాభివృద్ధి

గత కొంత కాలం నుంచీ మన పారిశ్రామిక ఉత్పత్తిలో ఎదుగూ బొదుగూ లేకుండా ఉంటున్నది. ఈ వాస్తవాన్ని కావాలనే కప్పుపుచ్చుతున్నారు. మరుగున పడేలా చేస్తున్నారు. పారిశ్రామిక ఉత్పత్తి సూచికను లెక్కించేందుకు ప్రాతిపదికగా ఒకానొక సంవత్సరపు ఉత్పత్తిని మూల



సంవత్సరంగా ఎంచుకుంటారు. అయితే, మన ప్రభుత్వం ఆ మూల సంవత్సరాన్ని పదేపదే మార్చేస్తూ వుంటుంది. అందువలన వేర్వేరు మూల సంవత్సరాల ప్రాతిపదికన లెక్కించే పారిశ్రామిక సూచికలను పోల్చి చూడడం గందరగోళంగా ఉంటుంది. దానిని నివారించేందుకు మనం 2011-12 మూల సంవత్సరం గా లెక్కించిన సూచికను ప్రాతిపదికగా తీసుకుందాం. మన దగ్గర ఉన్న తాజా ప్రాతిపదిక అదే. 2011-12 నుంచి 2019-20 వరకూ, అంటే కరోనా మహమ్మారి కన్నా ముందరి కాలంలో, మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి కేవలం 29 శాతం మాత్రమే పెరిగింది. అంటే సగటున ఏడాదికి 3.2 శాతం పెరుగుదల మాత్రమే ఉంది. ఇది చాలా తక్కువ. అంతకు మునుపటి ఏ కాలానికి సంబంధించిన పారిశ్రామిక ఉత్పత్తితో పోల్చినా ఇది చాలా తక్కువ. ప్రభుత్వ జోక్యం మితిమీరిపోయివున్నందున ఆ కాలంలో దేశంలో ఆర్థిక వృద్ధి చాలా తక్కువగా నమోదైందని విమర్శిస్తారు. ఎదుగూ బొదుగూ లేని ఆర్థికవృద్ధి అని చెప్పడానికి సంకోచిస్తున్నారు. కోవిడ్ అనంతర కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి తిరిగి కోలుకోవడం చాలా బలహీనంగా ఉంది. మామూలుగానైతే, సరుకుల ఉత్పత్తికి అంతరాయం ఏర్పడినప్పుడు ఆ సరుకులకు డిమాండ్ తగ్గతుంది. మళ్ళీ వృద్ధి సంభవించి వేగం పుంజుకున్నప్పుడు డిమాండ్ సాధారణ డిమాండ్‌కు అదనంగా తోడవుతుంది. కోవిడ్ అనంతర కాలంలో మాత్రం అటువంటి పుంజుకోవడం అనేది ఏదీ జరగలేదు. అంతేగాక, అంతవరకూ కొనసాగిన మాంద్యం ఆతర్వాత కూడా కొనసాగడమే గాక, మరింత దిగజారింది. ఆ విధంగా పారిశ్రామిక మాంద్యం మన ఆర్థిక వ్యవస్థ సహజ స్వభావం కింద మారిపోయింది.దేశ ఆర్థిక వృద్ధి గతంలో ఎన్నడూ లేనంత ఎక్కువ వేగంగా సాగుతోందని, దేశం ముందుకు దూసుకుపోతోందని ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ చెప్పుకుంటూ వచ్చిన దానికి వాస్తవ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. నయా ఉదారవాద విధానాలు అమలైన కాలంలో పారిశ్రామిక వృద్ధి అంతకు ముందు కాలం సగటు వృద్ధి కన్నా తక్కువగా ఉంది. పారిశ్రామిక వృద్ధి సూచికను లెక్క వేయడంలో చిన్న, మధ్య తరహా పారిశ్రామిక యూనిట్లను పరిగణనలోకి తగిన విధంగా తీసుకోరు. ఇటీవలి కాలంలో ఆ చిన్న, మధ్య తరహా యూనిట్లు తీవ్ర సంక్షోభంలో పడ్డాయి. వాటికి ప్రభుత్వ మద్దతు నిలిచిపోయింది. అయితే, అది ఒక్కటే వాటి సంక్షోభానికి కారణం కాదు. దానికి తోడు మోడీ ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి వంటి తప్పుడు విధానాలతో వాటిని మరింత సంక్షోభంలోకి నెట్టింది. ఆ యూనిట్ల పరిస్థితిని కూడా లెక్కలోకి తీసుకుంటే వాస్తవ పారిశ్రామిక వృద్ధి సూచిక ఇంకా తక్కువగా ఉంటుంది.




# మూడోసారి కూడా మోడీయే ప్రధాని

### రాహుల్ బిజెపి శిక్షణపై హిమంత్ బిశ్వశర్మ విసుర్లు

**గౌహతి,డిసెంబర్31(ప్రజామంటలు):** ప్రధాని నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని అవుతారని అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ ధీమా వ్యక్తంచేశారు. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానం అవసరం లేదన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ మోడీ ప్రధాని కావడం ఖాయమని చెప్పారు. రజతం, కాంస్య పతకాలు ఎవరికి వస్తాయో తాను ఆందోళన చెందడం లేదని..పరోక్షంగా కాంగ్రెస్ ను ఉద్దేశించిన వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ తన గురువుగా భావిస్తున్నట్టు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సీఎం హిమంత బిశ్వ శర్మ స్పందించారు. రాహుల్ గాంధీ నాగ్ పూర్ లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లాలని సూచించారు. బీజేపీని తన గురువుగా భావిస్తున్నానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. 'ఎలాంటి పనులు అస్సలు చేయకూడదు'అనే విషయాన్ని బీజేపీని చూసి నేర్చుకున్నట్లు చెప్పారు. తన భవిష్యత్ కు ఒక రోడ్ మ్యాప్ ను కూడా బీజేపీయే చూపిస్తోందని రాహుల్ సెటైర్ వేశారు. బీజేపీ వాళ్లు కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా దాడి చేయాలని నేను కోరుకుంటున్నా...దాని వల్ల కాంగ్రెస్ పార్టీ తమ సైద్ధాంతికతను, భావజాలాన్ని గ్రహించేందుకు ఆస్కారం కలుగుతుంది అని రాహుల్ అన్నారు.

భారత్ జోడో యాత్రను ప్రారంభించినప్పుడు.. అది కేవలం కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సాగే సాధారణ యాత్రలా కనిపించింది. క్రమక్రమంగా ప్రజలతో మమేకం అవుతూ ఈ యాత్రకు భావం, భావోద్వేగాలు సైతం ఉన్నాయని గ్రహించాను. భారత్ జోడో యాత్ర తలుపులు అందరి కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయి. ఎవరైనా ఈ యాత్రలో మమేకం కావచ్చు. అఖిలేశ్ జీ, మాయావతీ జీ సహా 'మొహబ్బత్ కా హిందుస్తాన్' కోరుకునే ప్రతి ఒక్కరు యాత్రలో భాగస్వాములు కావచ్చని' రాహుల్ అన్నారు.

# పూర్తయిన కొత్తగూడ ఫ్లై ఓవర్

### నేడు ప్రారంభించనున్న కెటిఆర్

**హైదరాబాద్,డిసెంబర్31(ప్రజామంటలు):** కొత్తగూడ ఫ్లై ఓవర్‌ను మంత్రి కేటీఆర్ ఆదివారం జనవరి 1న ప్రారంభించనున్నారు. గచ్చిబౌలి ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి జీహెచ్ఎంసీ 263 కోట్ల రూపాయలతో 3 కిలో మీటర్ల మేర ఈఫ్లై ఓవర్÷-ను నిర్మించింది. ఫ్లై ఓవర్‌కు అనుబంధంగా కొత్తగూడ జంక్షన్‌లో 470 మీటర్ల పొడవుతో 11 మీటర్ల వెడల్పుతో అండర్ పాస్‌ను సైతం ఏర్పాటు చేశారు. కొత్తగూడ ఫ్లై ఓవర్ ప్రారంభంతో కొండాపూర్, గచ్చిబౌలి వాసులకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. ఈ ఫ్లై ఓవర్ వలన బొటానికల్ గార్డెన్ జంక్షన్, కొత్తగూడ జంక్షన్‌లలో 100 శాతం .. కొండాపూర్ జంక్షన్?లో 65 శాతం ట్రాఫిక్ సమస్య తీరుతుందని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయితే ఎస్ఆర్డీపీ ద్వారా ఈ ప్రాంతంలో ప్రతిపాదించిన పనుల్లో మల్టీలెవల్‌ఫ్లై ఓవర్ మినహా అన్ని పనులు పూర్తయిట్లేనని అధికారులు చెబుతున్నారు.

# పారిశుద్ధ్య కార్మికురాలి సంచలనం

### గయ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నిక

**పాట్నా,డిసెంబర్31(ప్రజామంటలు):** బీహార్‌లోని గయ మున్సిపాలిటీ డిప్యూటీ మేయర్‌గా పారిశుద్ధ్య కార్మికురాలు చింతాదేవి ఎన్నికైంది. గత 40 ఏళ్లుగా మాన్యువల్ స్కావెంజర్‌గా పనిచేసిన ఆమె, పౌర సంస్థల ఎన్నికల్లో గెలిచి చరిత్ర సృష్టించింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గయ డిప్యూటీ మేయర్‌గా చింతాదేవిని సభ్యులు ఎన్నుకున్నారు. మాజీ డిప్యూటీ మేయర్ మోహన్ శ్రీవాస్తవ కూడా ఆమెకు మద్దతు తెలిపారు. కాగా, చింతాదేవి పారిశుద్ధ్య పనులే గాక



కూరగాయలు కూడా అమ్మి జీవనం సాగించింది. నాడు మరుగు దొడ్లు తక్కువగా ఉన్న కాలంలో మానవ మలాన్ని తట్టల్లో తలపై మోసుకెళ్లింది. అలాంటి అట్టడుగు వర్గానికి చెందిన మహిళ డిప్యూటీ మేయర్‌గా ఎన్నిక కావడం చారిత్రాత్మకం అని గయ మేయర్‌గా ఎన్నికైన గణెశిష్ పాశ్వాన్ ప్రశంసించారు. ప్రజలు జ్ఞానోదయం కోరుకునే ప్రదేశం గయ అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు గయలో అట్టడుగు వర్గాలకు చెందిన వారు ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావడం ఇదే తొలిసారి కాదు. రాళ్లు కొట్టే అట్టడుగు ముసహర్ కమ్యూనిటీకి చెందిన భగవతీ దేవి, 1996లో నితీష్ కుమార్‌కు చెందిన జనతాదళ్ (యునైటెడ్) పార్టీ తరుపున పోటీ చేశారు. గయ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

# నగరంలో నాలాల అభివృద్ధికి ప్రాధాన్యం

### వరదముంపును నివారించే చర్యలు: తలసాని

**హైదరాబాద్,డిసెంబర్31(ప్రజామంటలు):** హైదరాబాద్ నగరంలో నాలాల సమగ్ర అభివృద్ధి చేపట్టడం వల్ల వరదముంపు సమస్య శాశ్వతంగా పరిష్కారం లభిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన నాలాల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, నాలాలు ఆక్రమణలకు గురి కావడంతో వర్షాకాలంలో పలు కాలనీలు వరద ముంపునకు గురవుతున్నాయని చెప్పారు.శనివారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధి మినిస్టర్ రోడ్ లోని పికెట్



నాలా పై ఎస్ఎన్‌డీపీ కార్యక్రమం క్రింద చేపట్టిన వంతెన పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. పికెట్ నాలా వంతెన కూడా ప్రస్తుతం నీటి వరద ప్రవాహానికి అనుగుణంగా లేకపోవడం వలన వరద ముంపు సమస్య ఏర్పడు తుందని అన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసమే ఎస్ఎన్‌డీపీ కార్యక్రమం క్రింద రూ. 20 కోట్లతో వంతెన పునర్నిర్మాణ పనులు, కళాసీగూడ నాలా విస్తరణ పనులను చేపట్టినట్లు వివరించారు. పునర్నిర్మాణ పనులలో భాగంగా గతంలో 12 మీటర్లు ఉన్న వంతెనను 22 మీటర్ల వెడల్పు తో నిర్మిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా 20 మీటర్ల వెడల్పుతో ఉన్న రోడ్డును 30 మీటర్లకు విస్తరిస్తున్నట్లు తెలిపారు. వంతెన నిర్మాణం పూర్తయితే కంటోన్మెంట్, రసూల్ పురా బస్తీ, అన్నానగర్, బీహెచ్ఈఎల్‌కాలనీ, ఇక్రిశాట్ తదితర కాలనీల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. మంత్రి వెంట ఎస్ఎన్‌డీపీ సీఈ కిషన్, వాటర్ వర్క్స్ డైరెక్టర్ కృష్ణ, ఎస్ఈ భాస్కర్ రెడ్డి, కార్పొరేటర్ మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ తొలి ప్రాధాన్యం రైతే

### సాగునీటి రంగంలో కొత్త ఒరవడి సృష్టించాం : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,డిసెంబర్31(ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వ తొలి ప్రాధాన్యం రైతే అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. ఎత్తయిన ప్రాంతాలకు ప్రత్యేక ప్రణాళికతో సాగునీరు అందిస్తున్నామని మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం



చేశారు. చుట్టూ నీరున్నా పొలాలకు నీరందక రైతులు నిరాశ పడ్డారని మంత్రి తెలిపారు. రైతుల విజ్ఞప్తి మేరకు అడవిలో నీటికి అడ్డుకట్ట వేసి నీటి మళ్లింపు చేపట్టినట్లు పేర్కొన్నారు. గోపాల్‌పేట మండలం బుద్దారం శివారులో జాగీర్దార్ కాల్వకు సాగునీటిని విడుదల చేసిన సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడారు. 4.5 కిలోమీటర్ల మేర కాలువ తవ్వి సాగునీటి వసతి కల్పించామని స్పష్టం చేశారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని 100 ఏండ్ల క్రితం నాటి జాగీర్దార్ కాలువకు పునరుజ్జీవం కల్పించామన్నారు. ఈ కాలువ కింద 4 వేల ఎకరాలకు సాగునీరు అందనుందని పేర్కొన్నారు. కాలువ కింద భూమి కోల్పోయిన రైతులందరికీ త్వరలో పరిహారం ఇస్తామన్నారు. జాగీర్దార్ కాలువతో బుద్దారం, పొలికెపాడు, చెన్నూరు గ్రామాలు, నాలుగు తండాలు, గోపాల్ పేట శివారు రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. కాలువ పక్కన ఉన్న రైతులు కాలువ కోసం కేటాయించిన భూమిని సాగు చేయొద్దు అని కోరారు. సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు నీరు అందిస్తామన్నారు. రైతు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని చెప్పారు. అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి తొలి ప్రాధాన్యం ఇచ్చి రైతుబంధు, రైతుభీమా, 24 గంటల ఉచిత కరెంటు పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. సాగునీటి రాకతో గ్రామాలకు వలసలు తిరుగుముఖం పట్టాయన్నారు. మన గ్రామాలు భవిష్యత్ లో దేశానికి దిక్సూచిగా నిలుస్తాయని మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆనందోత్సాహాలతో కొత్త ఏడాది సాగాలి

### ప్రజల భాగస్వామ్యంతో మరింత ముందుకు : జిల్లా కలెక్టర్ ఆకాంక్ష

**నిజామాబాద్,డిసెంబర్31(ప్రజామంటలు):** జిల్లా ప్రజలు కొత్త సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ప్రమాదాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. కరోనా హెచ్చరికల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు ధరించడం ముఖ్యమని అన్నారు. ముఖ్యంగా యువత జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొత్త ఏడాదిలో కూడా ప్రజలతో కలిసి పని చేస్తామని, సమస్యలు ఉంటే నేరుగా తమతో విన్నవించుకోవాలని అన్నారు. ఇప్పటికే ప్రజల భాగస్వామ్యం పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అధికారుల మాట, పనితీరుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వివరించారు.శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమవంతుగా సహకారం అందించాలన్నారు. శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులకు సహకరించాలని అన్నారు. పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నేరాల నియంత్రణ కోసం ఇవి ఎంతగనో దోహదం చేస్తాయని అన్నారు. ఎఫ్ఐఆర్‌లు కూడా ఆన్‌లైన్ చేస్తున్నామని, ఇప్పటి వరకు 99 శాతం పూర్తి అయిందని చెప్పారు. కేసుల విచారణ వేగంగా జరగడంతో పాటు నేరస్థులకు శిక్షపడే విధంగా పర్యవేక్షణ చేసేందుకు కార్యాలయంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రహదారి భద్రత, ప్రమాదాల నివారణపై కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. మహిళలు, బాలల రక్షణపై ప్రత్యేక నిఘాతో పాటు అవగాహన కార్యక్రమలు నిర్వహించి, వారికి ఇబ్బంది కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు ప్రభుత్వ పథకాలను అందరూ అందిపుచ్చుకుని ముందుకు సాగాలని కలెక్టర్ అన్నారు. హరితహారంలో వచ్చేయేడు గణనీయమైన ప్రగతికి ప్రజలు తోడ్పాటు అందించాలని కలెక్టర్ కోరారు. బాల్య వివాహాలను నియంత్రించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఇప్పటికీ ఇళ్ల వద్ద ప్రసవాలు జరుతున్నాయని, ఇది ఎంతమాత్రం మంచిది కాదని అన్నారు. ప్రతి కాన్పు ఆసుపత్రిలో జరిగేలా చూడాలని సూచించారు.

కేజీబీవీల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు చేపట్టాలని, బాలికలకు వసతులు, సౌకర్యాలు కల్పించడంతో పాటు విద్యా ప్రమాణాలు పెంచాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కావాల్సిన నిత్యావసర సరకులు అందుబాటులో ఉంచాలని అన్నారు.

# గ్రామాల దిశ మార్చే పల్లె ప్రగతి

### ప్రజల సహకారంతో మరింత ముందుకు
### అధికారులు నిర్దేశిత లక్ష్యం చేరుకోవాలి
### న్యూ ఇయర్ విషెస్ చెప్పిన మంత్రి ఎర్రబెల్లి

**వరంగల్,డిసెంబర్31(ప్రజామంటలు):** ప్రతి గ్రామాన్ని ప్రగతి దిశగా తీసుకుపోయేందుకే పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా చేపట్టి విజయవంతం చేశామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమం తొలిదశతో గ్రామాల రూపురేఖలు మారాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమస్యలకు పరిష్కారం చూపబోతున్నామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులకు,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు సూచించారు. ఈ కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో ముందుకు తీసుకుపోయామని అన్నారు. గ్రామ పంచాయతీలకు ప్రతినెలా



రూ.339 కోట్లు విడుదల చేస్తున్నామని చెప్పారు. పల్లె ప్రగతిలో యువకులు, మహిళలు, పెన్షనర్లను భాగస్వామ్యం చేయాలని సూచించారు. అలాగే, పాఠశాలల అభివృద్ధికి దాతలు



ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరి గ్రామాలను వారు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు స్ఫూర్తి తీసుకుని రావాలన్నారు. గ్రామాలలో నర్సరీల పెంపకం, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులకు స్థలాల సేకరణ, మొక్కల సంరక్షణ, శిథిలావస్థలో ఉన్న భవనాల భవనాల తొలగింపు, పాత బావుల పూడికతీత, తడి-పొడి చెత్త సేకరణకు చెత్తబుట్టల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్లలె ప్రగతి పనుల పరిశీలన కోసం ఫ్లైయింగ్ స్కా డ్ అధికారులను నియమించాలని సూచించారు. వారు ప్రతి మండలంలోని రెండు గ్రామ పంచాయతీలలో జరిగే పనుల పురోగతి , నాణ్యత కార్యక్రమాలను పరిశీలిస్తారని తెలిపారు. ఆయా మండలాల్లో ప్లలె ప్రగతి కార్యక్రమాల అమలు, గ్రామాలకు చేకూరిన లబ్దిని అంచనా వేసి పంచాయతీరాజ్ శాఖ రూపొందించే మొబైల్ యాప్‌లలో డాటాను నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామానికి సంబంధించిన వార్షిక ప్రణాళికతోపాటు ఐదేండ్ల ప్రణాళికను రూపొందించాలని తెలిపారు.



# డ్రైవర్‌కు గుండెపోటుతో అదుపు తప్పిన బస్సు

### గుజరాత్‌లో కారుపైకి దూసుకెళ్లడంతో 9మంది దుర్మరణం

**అహ్మదాబాద్,డిసెంబర్31(ప్రజామంటలు):** గుజరాత్‌లోని నవసారి జిల్లాలో శనివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 9 మంది మృతి చెందారు. మరో 28 మంది తీవ్రంగా గాయపడ్డారు. సూరత్‌లోని ప్రముఖ్ స్వామి మహారాజ్ శతాబ్ది మహోత్సవ్ కార్యక్రమం నుంచి వల్సాద్ వెళ్తన్న లగ్జరీ బస్సు డ్రైవర్‌కు గుండెపోటు రావడంతో బస్సు నియంత్రణ కోల్పోయి కారుపైకి దూసుకెళ్లింది. ప్రమాదంలో కారులో ఉన్న 9 మందిలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రయాణికులతో కిక్కిరిసి ఉన్న బస్సులోని 28 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతులు గుజరాత్‌లోని అంకలేశ్వర్‌కు చెందినవారని పోలీసులు. ఈ ఘటనపై కేంద్ర హొంమంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ట్వీట్ చేశారు.

# ప్రజా ఆకాంక్షలను నెరవేరుస్తున్న కెసిఆర్

### కొత్త ఏడాదిలోనూ ఇదే ఒరవడి ఉంటుంది
### శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్31(ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుభిక్ష పాలన అందించి కొత్త ఒరవడిని సృష్టించారని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిందే తడవుగా 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగానే ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో నూతన సంవత్సరంలోనూ సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో రంగరించి ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు నూతన సంవత్సరంలో తీసుకోబోయే నిర్ణయాలు వారి అభ్యున్నతికి దోహదపడాలని ఆకాంక్షించారు.

# బొకేలు,శాలువాలు వద్దు.. పుస్తకాలు పెన్నులు ఇవ్వండి

### శ్రేయోభిలాషులకు మంత్రికొప్పుల సూచన

**జగిత్యాల,డిసెంబర్31(ప్రజామంటలు):** నూతన సంవత్సరం, సంక్రాంతి వేడుకల సందర్భంగా తనను కలిసే వ్యక్తులు బొకేలు, శాలువాల బదులు పేద విద్యార్థులకు పనికివచ్చే సామాగ్రి పంపిణీ చేయాలని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. పార్టీ



శ్రేణులు, ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తన విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. కొనుగోలు చేసే బొకేలు, శాలువలు, ఫ్లెక్సీలకు బదులుగా స్కూల్ విద్యార్థులకు పనికి వచ్చే పుస్తకాలు, పెన్నులను, స్కూల్ బ్యాగులను పంపిణీ చేయాలని సూచించారు. జిల్లా గొల్లపల్లి మండలం దట్నూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు పలువురు ధన్యవాదాలు తెలిపారు. శనివారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమాండ్లు, సర్పంచ్ పావని నగేశ్, పార్టీ మాజీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, పలువురు నాయకులు మర్యాదపూర్వంగా కలిశారు.






ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ దేవదాయ ధర్మశాఖ శ్రీశైల దేవస్థానం వారి ధర్మపదం వేదికపై శ్రీశైలంలో భరతనాట్యం కూచిపూడి నిర్వహించబడిన నృత్య ప్రదర్శనలో భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ వాసి రామారపు రాజు - సంధ్యారాణి ల కుమార్తె ధనశ్రీ మరియు గురువు కుండే అరుణ రాజ్ కుమార్ మయూరి నాట్య కళాక్షేత్రం వారిచే పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**జనగామ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు చేసిన తప్పులకు నిరసనగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 4.00 గంటల నుంచే జనగామ



కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి జనగామ పోలీస్ కు తరలించారు. అరెస్టు అయినవారిలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగజి, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చందన రెడ్డి, జనగామ మున్సిపల్ కౌన్సిలర్ లు గాదెపాక రాంచందర్, రామగాళ్ల విజయ్, బాల్దె ఆంజనేయులు, జనగామ జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్, జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యం.డి. మాజిద్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, చింతకింది నరేశ్, సౌద మహేష్, మాదూరి రాజు, పులిగిల్ల శివ, బెజడి హరీష్ ఉన్నారు.

## చలో ప్రగతి భవన్ విజయవంతం

### యూత్ కాంగ్రెస్

**జనగామ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** తెలంగాణా రాష్ట్రంలో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థుల భర్తీలో జరుగుతున్న అవకతవకతలపై తెలంగాణ రాష్ట్ర



యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి పిలుపు మేరకు ప్రగతి భవన్ ముట్టడికి బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రగతి భవన్ వద్ద యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డితో పాటు జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, జనగామ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కళ్యాణం ప్రవీణ్, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషయల్ మీడియాలో మారబోయిన ప్రకాష్ యాదవ్, సంతోష్, రాజు, శివ, సంపత్, అజయ్ తదితులను అరెస్టు చేసి గోషమహల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## గ్రామ పంచాయతీ బిల్లులు రాక ఉపసర్పంచ్ ఆత్మహత్య

**మహాదేవపూర్ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** కాటారం మండలం చిదనపల్లి గ్రామ ఉప సర్పంచ్ బాలినేని తిరుపతి, గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకొన్నాడు. శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగిన తిరుపతి ని చికిత్స కోసం వరంగల్ కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. బాల్నేని తిరుపతి భార్య సరిత కూడా తొమ్మిది నెలల కిందటే ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. వీరికి ఇద్దరు



ఆడపిల్లలు ఉన్నారు. గ్రామ సర్పంచ్ అంతర్గాం రాజమౌళి కథనం ప్రకారం గ్రామ ఉప సర్పంచ్ బాలినేని తిరుపతి మరియు సర్పంచ్ కలసి ఇద్దరం పని చేశామని 11 లక్షల వ్యయంతో రైతు వేదిక నిర్మాణం ఇతర షీట్ లైట్స్ ఇతర పనులు చేశామన్నారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తనతో చెప్పి బాధ పడేవాడు అన్నారు.

## బైరి నరేష్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన విద్యార్థి జెఎసి

**జనగామ డిసెంబర్ 31 (ప్రజామంటలు):**జనగామ విద్యార్థి జెఎసి అధ్వర్యంలో అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జెఎసి నాయకుల మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం రావుల పల్లి గ్రామం (ప్రస్తుతం వికారాబాద్ జిల్లా) లో డా? బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో బైరి నరేష్ అనే వ్యక్తి నాస్తిక సమాజం రాష్ట్ర అద్యక్షుడు అని చెప్పుకుంటూ హిందూ సమాజంపై అనుచిత వాఖ్యలు చేస్తున్నారని, దైవమైన హరి హర పుత్రుడు శ్రీశ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామిపై అనుచిత వాఖ్యలు చేసి, హిందు దేవతల చరిత్రపై అసభ్యంగా మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పుట్టుకపై చెప్పుకోలేని విదంగా మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ మాట్లాడారని అన్నారు. ఇంత దారుణంగా మాట్లాడిన బైరి నరేష్ పై పి.డి. యాక్టు కేసు నమోదు చేయకపోవడం దురదృష్టకరమని, అయ్యప్ప దీక్షలో కుల, మత, వర్ణ, వర్గ బేదాభిప్రాయాలు లేకుండా అందరమూ ఒకేరకమైన వస్త్రులు, ఒకేరకమైన భావజాలంతో పరస్పర గౌరవంతో కొనసాగుతున్న ఇట్టి అయ్యప్ప దీక్ష నిజమైన అంబేద్కర్ గారి వారసులమని,ఇప్పుడు అంబేద్కర్ పేరు చెప్పుకుంటూ దొంగదీక్షలు చేస్తూ, అంబేద్కర్ ఆశించిన ఆశయాలకు వ్యతిరేకంగా చలామని అవుతున్న కొంతమంది నాస్తికుల వలన అంబేద్కర్ భావజాలాన్ని బష్టుపట్టిస్తున్న వైనం కొనసాగుతుందన్నారు. మహానుబావుడైన అంబేద్కర్



పేరుతో సమాజంలో చేస్తున్న వకృత చేష్టలకు, వికృత కార్యక్రమాలకు స్వస్తి పలికేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జెఎసి అధ్యక్షులు పిట్టల సురేష్, మంగళంపల్లి రాజు,గన్ను కార్తీక్, తుంగ కౌశిక్, అసర్ల సుభాష్, వేంపటి అజయ్. అనిల్ చౌహన్ దినేష్ విద్యార్థి జెఎసి నాయకులు పాల్గొన్నారు.

## నెల్లుట్లలో చంపుడు గుళ్లు

**చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి**

**జనగామ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** జనగామ జిల్లా, లింగాల ఘనపురం మండలం, నెల్లుట్ల గ్రామ శివారులో వీర్ల గడ్డ మీద చంపుడు గుడి ఉందని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. వీర భక్తి రాష్ట్రకూటుల కాలం నుండే ఉన్నట్లు తెలుస్తున్నది. అప్పటి నుండే చంపుడు గుళ్ల నిర్మాణం జరిగి ఉంటుంది. కాకతీయుల కాలంలో ఉచ్చ స్థితిలోకి చేరిందనడానికి కాకతీయుల నాటి శివాలయం ఉంది. స్వచ్ఛందంగా శివ సాయుజ్యం పొందాలని నిశ్చయించుకున్నప్పుడు ఈ చంపుడు గుళ్ళలో ఏర్పాట్లు వుండేవి. చంపడానికి ప్రత్యేకంగా మనుషులు కూడా ఉండేవారు. నెల్లుట్ల వీర్లగడ్డపై, మరణించిన వీరుల స్మారకంగా ప్రతిష్టించిన ఎనమిది వీరుల శిల్పాలు ఉన్నాయి. అందులో ఆరు శిల్పాలు వరుసగా నిలబెట్టి ఉన్నాయి. కింద పడిపోయిన ఒక శిల్పం వీటిలో ప్రత్యేకంగా ఉంది.

"ఒక బలిస్టుడైన యువకుడు స్త్రీకి శూలం సహాయంతో వీర మరణం ప్రసాదించడం ఉంది."

చరిత్ర పొడవున, మరణించిన యుద్ధ వీరులు, గ్రామ రక్షకులు, వీరభక్తి , రాజ్య భక్తి కారణంగా జరిగిన బలి దానాలు, త్యాగాలకు గుర్తుగా వీరగల్లులు ప్రతిష్టించారు. వారికి గుడి కట్టి పూజించారు. చరిత్ర పట్ల అవగాహన లేక



వాటిని కూల్చి వేస్తున్నారు. గ్రామ అధికారులు, గ్రామస్తులు కలిసి, గ్రామంలోని చారిత్రక ఆధారాలను నిలబెట్టుకోవాలి.

## గాంధీ ఆసుపత్రిలో "న్యూ ఇయర్ వేడుకలు"

**సికింద్రాబాద్ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో శనివారం 2023 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలోని మైక్రోబయాలజీ



డిపార్ట్ మెంట్ లో హెచ్ఓడీ ప్రొ. ఎస్. రాజేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరై, కేకు కట్ చేశారు. ఈసందర్భంగా పరస్పరం కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ నవనీత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు అర్చన, రత్నప్రభ, పీజీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఆర్థోపెడిక్ వార్డులో......**

గాంధీ ఆర్థోపెడిక్ డిపార్ట్ మెంట్ లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో హెచ్ఓడీ డా. రవీందర్, ప్రొ. సత్యనారాయణ, అప్తాలమాజి డా. రవిశేఖర్, డా. భన్సీలాల్, పీజీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**జనగామ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 13వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జనగామ జిల్లా కేంద్రంలో నెహ్రూ పార్క్ నుండి రైల్వే స్టేషన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ఐద్వా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత మాట్లాడుతూ.... కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో జనవరి 6 7 8 9 తేదీలలో జరుగు 13వ అఖిలభారత జాతీయ మహాసభలు జరుగనున్నవని, ఈ మహాసభలలో గత మహాసభలో తీసుకున్న కర్తవ్యాలను చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించు రూపొందించుకుంటా మన్నారు. బిజెపి ప్రభుత్వ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని రోజు రోజుకి మహిళలపై అత్యాచారాలు హత్యలు దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి లు పందిళ్ళ కళ్యాణి మోకు భవాని, జిల్లా కమిటీ సభ్య రాలు బూడిద అంజమ్మ,




పట్టణ అధ్యక్షురాలు కొండ వరలక్ష్మి, కమిటీ సభ్యులు నామోజు విజయ్, జి. మానస, సిహెచ్. ప్రభావతి, పావని, టి. అనిత, కే. భవాని, సిహెచ్. సునీత, బి. లక్ష్మి, సత్తెమ్మ, విజయ, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ జయంతిని సందర్భంగా పార్లమెంట్లో పాల్గొనడానికి వరంగల్ మరియు హన్మకొండ జిల్లాల యువతకు వకృత పోటీలు

**హన్మకొండ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** భారత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర స్టేట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రం, ద్వారా సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో వకృత వకృత్వపోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేసి.. తదనంతరం రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలను, భారత దేశ స్థాయిలో పార్లమెంట్లో పరస్పర సంభాషణ మరియు ప్రధానమంత్రిని కలిసే అవకాశం కల్పిస్తూ యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేయడం జరిగింది జిల్లాలో ఉన్న15 సంవత్సరం నిండి 29 సంవత్సరాల లోపు (01/01/2023) వయస్సు కలిగిన యువతి యువకులకు పాల్గొనటానికి అవకాశం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. అర్హత మరియు ఆసక్తి కలవారు ఈ లింక్ ద్వారా సత్వరమే 03/01/2023 లోగా నమోదు చేసుకోగలరని కోరారు. https://forms.gle/6qkox9r4VcDvKm3v9 ఇతరత్రా వివరాల కోసం వరంగల్ నెహ్రూ కేంద్రం జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ని సంప్రదించగలరని తెలిపారు.

## లౌకిక స్ఫూర్తికి విరుద్ధంగా అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు

**ఆగ్రహించిన అయ్యప్పలు..... రోడ్డుపై బైఠాయింపు.....**

**నరేష్ ను కఠినంగా శిక్షించాలి**

**భీమదేవరపల్లి డిసెంబర్ 31 (ప్రజామంటలు):** అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ పై కేసు నమోదు చేయాలని భీమదేవరపల్లి మండల





అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రోడ్డుమీద బైఠాయించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గురుస్వాములు భగత్ సింగ్, చేరాల తిరుపతి మాట్లాడుతూ, నరేష్ వాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. అంబేద్కర్ సభలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని "లౌకిక" అనే పదానికి విఘాతం కలిగేలా వ్యవహరించిన బైరి నరేష్ ను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు భగత్ సింగ్, శివసాగర్, శనిగరం సదానందం, పోలు రవి, వంగ విజయ్, ఏదులాపురం సంపత్, గుడికందుల కుమారస్వామి, పోలు అనిల్, నాగరాజు, సాయితేజ, ప్రవీణ్, వేణు, వరుణ్ పాల్గొన్నారు.

## అంగన్ వాడీ చిన్నారుల మధ్య కొత్త ఏడాది వేడుకలు

**సికింద్రాబాద్ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ పద్మారావునగర్ హమాలీ బస్తీలో శనివారం స్థానిక యువ నాయకుడు నీరటి రవి నూతన సంవత్సర



వేడుకలను స్థానిక అంగన్ వాడీ స్కూల్ చిన్నారుల మధ్య నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులతో కేకు కట్ చేయించారు. వారికి మిఠాయిలు పంచిపెట్టారు. అందరికి నూతన సంవత్సర 2023 శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్ వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## ఆంధ్రా కులాలపై టీబీసీ జేఏసీ అభ్యంతరాలు

**టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**

**జగిత్యాల డిసెంబర్ 31 (ప్రజామంటలు):** 26 ఆంధ్రా కులాలను బీసీ జాబితాలో చేర్చాలన్న ఆంధ్రా సంఘాల వినతిపై పలు అభ్యంతరాలను తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్ రావుకు తమ సంఘ రాష్ట్ర ప్రతినిధి ద్వారా అందజేసినట్లు టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. శనివారం తన స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అలాగే తమ అసోసియేషన్ కు వివిధ కుల సంఘాలు,పెన్షనర్స్,సీనియర్ సిటిజన్స్ సంఘాలు అందజేసిన అభ్యంతరాల వినతులను సైతం బీసీ కమిషన్ చైర్మన్ కు అందజేశామన్నారు. తాను స్వయంగా బీసీ కమిషన్ చైర్మన్ కు ఫోన్ ద్వారా వాదనలు వినిపించానన్నారు. సమావేశంలో బీసీ జేఏసీ



యువజన రాష్ట్ర అధ్యక్షుడు పి. ప్రతాప్, జిల్లా కార్యదర్శి పి. రామ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, సీనియర్ సిటిజన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథం, పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, ప్రకాష్, యాకూబ్ పాల్గొన్నారు.

## ప్రగతి భవన్ ముట్టడి పిలుపు

**అడ్డుకున్న పోలీసులు**

**హుస్నాబాద్ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని, తెలంగాణ పోలీస్ నియామకాలకు సంబంధించి దేహ ధారుడ్య పరీక్షల్లోని లోపాలు, అవకతవకలను వెంటనే సవరించాలని తెలంగాణ



రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆద్యర్యంలో ఛలో ప్రగతి భవన్ ముట్టడి పిలుపు నేపథ్యంలో హుస్నాబాద్ యూత్ కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు చెన్నవేణి విద్యాసాగర్. మండల అధ్యక్షులు పోసవేణి శ్రీశైలం, హుస్నాబాద్ సోషల్ మీడియా కన్వీనర్ పున విశ్వ తేజ, మారూపాక గణేష్, ముడిక ప్రశాంత్, ఎలగందుల కమలహాసన్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల
# ముందస్తు అక్రమ అరెస్టులు

**ధర్మపురి డిసెంబర్ 31 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామకాల్లో దేహదారుఢ్య పరీక్షల్లోని లోపాలు, అవకతవలను వెంటేనే



సవరించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇచ్చిన "చలో ప్రగతి భవన్ ముట్టడి" కార్యక్రమానికి ధర్మపురి నియోజకవర్గ పరిధిలో ఉన్న యూత్ కాంగ్రెస్ నాయకులను కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేసి ధర్మపురి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సంధ్బంగా ధర్మపురి నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింహారాజు ప్రసాద్ మాట్లాడుతూ.... తెలంగాణ పోలీస్ నియామకాలకు సంబంధించి దేహదారుఢ్య పరీక్షల్లోని లోపాలు, అవకతవకలను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.

## ఫతేనగర్‌లో ఉప్పలపాండు
# ముదిరాజ్ జయంతి

**సికింద్రాబాద్ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రగతి చారిటబుల్



ట్రస్ట్ ఫౌండర్ ఉప్పల పాండు ముదిరాజ్ జయంతిని జనవరి 1 ఆదివారం సాయంత్రం 5:00 గంటలకు ఫతేనగర్ లోని కన్యకా పరమేశ్వరీ హాల్ లో నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్స్ తెలిపారు. ఈసందర్బంగా కొత్త ఏడాది 2023 ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ ఉంటుందన్నారు. పాండు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ట్రస్ట్ మెంబర్స్ యు. చెన్నయ్య, నరేందర్ గౌడ్, శకుంతల, రామ చంద్రయ్య, పొట్లకాయల వెంకటేశ్వర్లు, వెంకట్ దాస్, మల్లారెడ్డి, వీ. నర్సింగ్ లు కోరారు.

## హోరెత్తిన కొత్త సంవత్సర వేడుకలు..
### హోటల్ షెరటాన్‌లో న్యూ ఇయర్ - 2023 బాష్

**సికింద్రాబాద్ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** సిటీలో న్యూ ఇయర్ 2023 వేడుకలు కన్నుల పండువగా సాగాయి. హోటల్ షెరటాన్ లో క్వీన్స్ లాంజ్





క్లబ్ మెంబర్స్ న్యూ ఇయర్ వేడుకలను కోలహాలంగా జరుపుకున్నారు. తంబోలా లాంటి పలు గేమ్స్ తో సందడి చేసిన వీరు వెస్టన్ లుక్ లో మెరిశారు. శ్రావ్యమైన సంగీతానికి డ్యాన్స్ లు చేశారు. క్రియేటివ్ గ్లోబల్ వుమెన్, ఎస్.వీ.ఆర్. టూర్స్ అండ్ ట్రావెల్స్ (సీజీడబ్ల్యూఎస్) ఆధ్వర్యంలో జరిగిన ఈ న్యూ ఇయర్ బాష్ లో మిసెస్ ఇండియా ఆంధ్రప్రదేశ్ స్నేహచౌదరి తో పాటు కరుణ, అర్చన, స్వాతి, కవిత జైన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

**మహాదేవపూర్ డిసెంబర్ 31 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని గుడ్ మారనిగ స్కూల్ 2023 నూతన డైరీని ప్రెస్ క్లబ్ లో స్కూల్ కరస్పాండెంట్ ఎంఎం శశి, లీడ్ అనే సంస్థను పరిచయం చేసే చిత్రాలతో కూడిన గుడ్



మార్నింగ్ గ్రామర్ హై స్కూల్ డైరీని విలేకరుల సమక్షంలో ఆవిష్కరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి లీడ్ అనే సంస్థ సహకారంతో గుడ్ మార్నింగ్ హైస్కూల్లోని అన్ని తరగతులను డిజిటల్ క్లాసులుగా మార్చనున్నట్లు తెలిపారు ఆర్థిక భారాన్ని దృష్టిలో ఉంచుకొని విలేకరుల పిల్లలకు కూడా ఫీజు రాయితీ విషయాన్ని పరిశీలించి ఉపయోగకరంగా నిర్ణయం చేసుకుందామని ఈ సందర్భంగా పాత్రికేయులకు ఎం.ఎం. శశి హామీ ఇచ్చారు.

## ఏపీలో ఐపీఎస్
# అధికారులకు పదోన్నతులు

**అమరావతి,డిసెంబర్ 31 (ప్రజామంటలు):** ఏపీలో పలువురు ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1993 బ్యాచ్‌కు చెందిన ముగ్గురు ఐపీఎస్ అధికారులకు డీజీపీ ర్యాంకులు ప్రకటించింది. మహేశ్ దీక్షిత్, అమిత్‌గార్గ్, పీ.వీ సునీల్‌కుమార్‌కు డీజీపీ హోదా కల్పించింది. ప్రస్తుతం మహేశ్ దీక్షిత్, అమిత్‌గార్గ్ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్నారు.మహేశ్ చంద్ర లడ్హాకు ఏడీజీగా పదోన్నతి కల్పించారు. శ్యామ్ సుందర్, త్రివిక్రమ వర్మ, పాలరాజుకు ఐజీలుగా, కోయ ప్రవీణ్, భాస్కర్ భూషణ్, అమ్మిరెడ్డికి డీఐజీలుగా పదోన్నతులు కల్పించారు. దీపికా పాటిల్, కృష్ణారావు, అమిత్ బర్దార్‌కు జూనియర్ అడ్మినిస్ట్రేటీవ్ గ్రేడ్‌గా పదోన్నతులు కల్పించారు

# ఏపీలో మారిన ముఖ చిత్రం..

### 2022 కీలక ఘట్టాలు ఇవే!

**అమరావతి,డిసెంబర్ 31 (ప్రజామంటలు):** ఏపీలో రాజకీయాల సంగతి ఎలా ఉన్నా.. పాలన పరంగా.. కొన్ని కీలక ఘట్టాలు చోటు చేసుకున్నాయి. 2022లో ప్రథమార్థంలో రాష్ట్రంలోని 13 జిల్లాలను 26 జిల్లాలుగా మారుస్తూ.. వైసీపీ అధినేత సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం సంచలనమనే చెప్పాలి. అదేసమయంలో ఈ జిల్లాల ఏర్పాటుతో చోటు చేసుకున్న పరిణామాలు కూడా అంతే సంచలనం సృష్టించాయి. కొత్త జిల్లాలకు పేర్ల విషయంలో ప్రభుత్వం ఇరుకున పడింది. ముఖ్యంగా సీఎం జగన్ సొంత జిల్లా కడపలో రాయచోటి కేంద్రంగా ఏర్పాటు చేసిన అన్నమయ్య జిల్లాలో ప్రజలు రోడ్డెక్కారు. రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని పట్టుబట్టారు.ఈ క్రమంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి కుటుంబ సభ్యులు సీఎం జగన్పై చేసిన వ్యాఖ్యలు పతాక శీర్షికలకు ఎక్కాయి. అయినా.. ప్రభుత్వం ఈ జిల్లా కేంద్రాన్ని రాయచోటిగానే కొనసాగించింది. మరోవైపు.. అమలాపురం కేంద్రంగా ఏర్పాటు చేసిన కోనసీమ జిల్లా పేరు విషయంలో ఏకంగా.. అగ్గి రాజుకుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా పేరు మారుస్తూ... సర్కారు తీసుకున్న నిర్ణయం దరిమిలా జిల్లాలో అగ్నికీలలు ఎగసి పడ్డాయి. మంత్రి పినిపే విశ్వరూప్ సహా సొంత పార్టీ ఎమ్మెల్యేల ఇళ్లను ఆందోళన కారులు తగులబెట్టారు. ఈ వివాదం రాష్ట్రాన్ని చివురుటాకులా వణికించేసింది. మరోవైపు.. దీనికి ముందు.. వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు తన సొంత కారు డ్రైవర్ను హత్య చేసి(కుటుంబ సభ్యుల ఆరోపణ) డ్రైవర్ ఇంటికే డోర్ డెలివరీ చేయడం.. రాష్ట్ర ప్రజలను ఖిన్నులను చేసింది. ఈ కేసులో ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర వివాదంగా మారింది. ఇంకోవైపు.. ఉమ్మడి కృష్ణాజిల్లాను విడదీసి విజయవాడ కేంద్రంగా ఏర్పాటు చేసిన జిల్లాకు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ పేరు పెట్టారు. ఆ వెంటనే.. ఆయన తీసుకువ చ్చిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును రాత్రికి రాత్రి మార్చేసి.. డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు పెట్టారు. ఇది రాజకీయ దుమారానికి రచ్చకు దారితీసింది. ఇక ఇదే సంవత్సరం.. వైసీపీలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. నెల్లూరు జిల్లా ఆత్మకూరు ఎమ్మెల్యే ఐటీ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి హఠాన్మరణం చెందారు. దుబాయ్లో పారిశ్రామిక సదస్సుకు హాజరైన ఆయన తిరిగి హైదరాబాద్కు చేరుకున్న కొన్ని గంటల వ్యవధిలోనే కన్నుమూయడం.. వైసీపీనే కాకుండా.. అన్ని రాజకీయ పార్టీలను విస్మయానికి విషాదానికి గురి చేసింది. ఇక సీఎం జగన్ కుటుంబానికి చెందిన వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణను సుప్రీం కోర్టు తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేసింది. రాష్ట్ర పోలీసులపై తనకు నమ్మకం లేదన్న ఆయన కుమార్తె డాక్టర్ సునీత అభ్యర్థనను సుప్రీంకోర్టు సీరియస్గా పరిగణించి.. కేసును బదిలీచేయడం.. సీఎం జగన్కు మాయని మచ్చగా మారిందనే విశ్లేషణలు అప్పట్లో వచ్చాయి. ఇవన్నీ.. ఇలా



ఉంటే.. ఎన్నికల సమయంలో చెప్పినట్టుగానే రెండున్నరేళ్ల తర్వాత జగన్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు పూనుకోవడం వైసీపీలో కీలక పరిణామంగా చెప్పవచ్చు. అయితే.. ఎవరూ ఊహించని విధంగా కొడాలి నాని అనిల్ కుమార్ యాదవ్ పేర్ని నాని కన్న బాబు ఆళ్ల నాని వంటి వీర విధేయులకు జగన్ ఉద్వాసన పలకడం మంత్రి పదవులు కోల్పోయిన సదరు ఎమ్మెల్యేలకు కూడా షాకిచ్చిందనే చెప్పాలి. ఆ పరిణామం తర్వాత కొత్త మంత్రివర్గం ఖరారైంది. అయితే పాత మంత్రివర్గంలో మొత్తం అందరినీ తీసేస్తామని ప్రకటించిన జగన్ ఏకంగా 11 మందిని మళ్లీ మంత్రులుగా కొనసాగించాల్సి రావడం కొసమెరుపు!!

# జగన్ని చికాకు పెట్టిన బాబు పవన్

**అమరావతి,డిసెంబర్ 31 (ప్రజామంటలు):** వైసీపీ అధికారంలోకి 151 సీట్లతో వచ్చింది. ఆ మెజారిటీని చూసిన వారు అంతా మరో టెర్మ్ ఖాయం అని అనుకున్నాను. దానికి తోడు తొలి ఆరు నెలలూ సాఫీగా పాలన సాగింది. ఎపుడైతే జగన్ మూడు రాజధానులు నినాదం అందుకున్నారో నాటి నుంచి కొంత ఇబ్బంది మొదలైంది. ఈ లోగా కరోనా వచ్చి అతలాకుతలం చేసింది. ఇలాంటి ఆటంకాలు ఎన్ని ఉన్నా 2020 2021 రెండేళ్ళు ఏకపక్షంగా జగన్ ఏలుబడి సాగింది. జగన్ని రాజకీయంగా దెబ్బ తీయలేమని ఒక దశలో విపక్షాలు వచ్చేసే సీన్ కూడా ఏర్పడింది. కానీ 2022 మాత్రం అలా లేదు. వైసీపీని మూడు చెరువుల నీళ్ళు తాగించింది. ఈ ఏడాది వస్తూనే ఉద్యోగుల చలో విజయవాడ ఆందోళనతో సర్కార్ ని హడలెత్తించింది. ఆ తరువాత కరోనా బాగా తగ్గడంతో విపక్షం బయటకు వచ్చింది. తెలుగుదేశం పార్టీ బాదుడే బాదుడు అంటూ ఏప్రిల్ లో స్టార్ట్ చేస్తే దానికి మంచి రెస్పాన్స్ లభించింది. దానికి ముందు జనసేన పార్టీ మీటింగ్ సూపర్ హిట్ అయింది. పవన్ కళ్యాణ్ వైసీపీ వ్యతిరేక ఓటు చీల్చమని చెప్పి వైసీపీ పెద్దలకు కళ్ళ ముందే భవిష్యత్తు కనిపించేలా చేశారు. ఇక తెలుగుదేశం పార్టీ మహానాడు కూడా సూపర్ హిట్ అయింది. దాంతో తెలుగుదేశం పార్టీ గేర్ ఒక్కసారిగా మార్చేసింది. ఇక అధికార పార్టీ ప్లీనరీ కూడా ఇదే ఏడాది జరిగినా కూడా అధికారం చేతిలో ఉన్న వేళ ఆ హంగులు అన్నీ అందులోకే వస్తాయి. పైగా ప్లీనరీ హిట్ అయినా విపక్షాలు దూకుడు మాత్రం ఎక్కడా తగ్గలేదు. పవన్ వీకెండ్ పాలిటిక్స్ కూడా కాక రేపుతూ గ్రాఫ్ పెంచుకుంటూ వచ్చింది. పవన్ కళ్యాణ్ చేపట్టిన మరో కార్యక్రమం రైతు భరోసాకు మంచి స్పందన రావడంతో అధికార వైసీపీ ట్రబుల్స్ లో పడినట్లు అయింది. వీటికి మించి పరాకాష్ట విశాఖలో పవన్ని ఒక హోటల్ లో ఉంచడం దానికి ప్రతిగా ఆయన విజయవాడ వచ్చి బిగ్ సౌండ్ చేయడం ఆనక తెలుగుదేశం అధినేత చంద్రబాబుతో పాటు దేశ ప్రధాని నరేంద్ర మోడీ పవన్ కి బాసటా నిలవడం అన్నది వైసీపీకి మింగుడు పడని రాజకీయమే అయింది. మరో వైపు ఇదేమి ఖర్మ అంటూ తెలుగుదేశం పార్టీ తీసుకున్న మరో కార్యక్రమం కూడా జనాలోకి వెళ్ళింది. ఈ మధ్యలో అనుహ్య పరిణామం ఏంటి అంటే విపక్షాల సభలకు జనాలు వెల్లువలా తరలిరావడం. చంద్రబాబు ఎక్కడ మీటింగ్ పెట్టినా అది బంపర్ హిట్ అవుతోంది. జనాలు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. దీంతో ఏదో మార్పు దిశగా రాజకీయం సాగుతోందా అన్న చర్చ అయితే 2022లో మొదలైంది. ఒక్క



మాటలో చెప్పుకోవాలీ అంటే 2022లో వైసీపీ ఏకపక్ష రాజకీయానికి ఆ పార్టీ గెలుచుకున్న లోకల్ బాడీ ఎన్నికలు ఉప ఎన్నికల విజయాలకు అన్నింటికీ చెక్ పెట్టేలా తెలుగుదేశం జనసేన రెండూ తెగ చికాకు పెట్టేశాయి. ఇక ముందున్నది ముసళ్ళ పండుగ అన్నట్లుగా 2023లో అసలైన సినిమా ఉంది అంటున్నారు. పవన్ వారాహి వాహనం ఎక్కి ఏపీ అంతా తిరిగే పరిస్థితులు ఉంటాయి. అలాగే లోకేష్ పాదయాత్రలో ఏపీ రాజకీయం ఎన్ని మలుపులు తీసుకుంటుందో చూడాలి. మొత్తానికి 2022 వైసీపీకి ముందు ముందు రాజకీయం అంత ఈజీ కాదు అని చెప్పేలా సాగింది.

# లోకేష్‌కి మాస్ అప్పీల్ లభిస్తుందా...?

**అమరావతి,డిసెంబర్ 31 (ప్రజామంటలు):**నారా లోకేష్. తెలుగుదేశం పార్టీకి ఏకైక వారసుడు. ఆయనకు పార్టీలో పోటీ పేచీ అయితే లేదు. అధినేత చంద్రబాబుకు ఒక్కడే కుమారుడు కావడంతో బాబు తదనంతరం పార్టీని ముందుకు నడిపించాల్సిన బాధ్యత లోకేష్ మీద ఉంది. దాని కోసం లోకేష్ చేయాల్సిన ప్రయత్నాలు తన వంతుగా చేస్తున్నారు. 2009 ఎన్నికల నుంచి తెర వెనక రాజకీయంతో తెలుగుదేశంతో అనుబంధం పెంచుకున్న లోకేష్ ఆ తరువాత 2014 నుంచి ప్రత్యక్ష రాజకీయాలోకి వచ్చారు.ఇక చూస్తే 2017లో మంత్రి అయిన లోకేష్ రెండేళ్ల పాటు అయిదు కీలకమైన శాఖలు చూశారు. గత మూడున్నరేళ్ళుగా విపక్షంలో లోకేష్ దూకుడు చేస్తున్నా అనుకున్న స్థాయిలో అయితే గుర్తింపు రాలేదు. దాంతో లోకేష్ తెగించి పాదయాత్రకు రెడీ అయిపోయారు. కొత్త ఏడాదిలో రాజకీయంగా హైలెట్ ఏంటి అంటే అది లోకేష్ పాదయత్ర అని చెప్పుకోవాలి. చంద్రబాబు సొంత సీటు అయిన కుప్పం నుంచి లోకేష్ పాదయాత్ర మొదలుపెట్టి ఏకంగా నాలుగు వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర చేస్తారు. అలాగే నాలుగు వందల రోజుల పాటు ఈ పాదయాత్ర సాగబోతోంది. లోకేష్ పాదయాత్ర అనుకున్న మేరకు పూర్తి అయితే మాత్రం ఆయన కొత్త రికార్డు నెలకొల్పుతారు. ఆయన రికార్డుని సమీపంలో ఎవరూ బద్దలు కొట్టేది కూడా ఉండదు. ఇదిలా ఉంటే లోకేష్ పాదయాత్రలు యువ గళం అని పేరు పెట్టారు. ఇది పక్కా క్లాసీ టచ్ తో ఉంది. ఒక విధంగా సంగీత పోటీలకు పెట్టే పేరుగా ఉంది అని కామెంట్స్ పడుతున్నాయి. కాస్తా ఫోర్స్ గా జనం పేరుని కూడా కలుపుతూ పాదయాత్రకు పేరు పెడితే బాగుండేది అన్న సూచనలు ఉన్నాయి. అయినా దీన్ని ఫైనల్ చేశారు. లోకేష్ కి కావాల్సింది ఇపుడు మాస్ ఇమేజ్. నిజానికి ఏపీలో చూస్తే మాస్ ఇమేజ్ ఉన్న వారిలో అగ్రగణ్యులు ఎన్టీయార్ వైఎస్సార్. వీరి తరువాత జగన్ కి ఆ మాస్ ఇమేజ్ సొంతం అయింది. చంద్రబాబును చూసుకుంటే ఆయనకు మాస్ ఇమేజ్ టచ్ తక్కువ. ఆయన తానుగా హైటెక్ సీఎం గా చెప్పుకుని క్లాస్ సెక్షన్ నుంచి బాగా ఫేవర్ ని సంపాదించుకున్నారు. ఇక లోకేష్ విషయం తీసుకుంటే క్లాస్ మాస్ రెండింటిలో ఇంకా ఏ సెక్షన్ లోనూ అనుకున్న స్థాయిలో గ్రాఫ్ పెరగలేదు. ఒక ప్రజా నాయకుడికి కావాల్సింది మాస్ ఇమేజ్. అది కనుక ఉంటే గెలుపు ఓటములతో సంబంధం లేకుండా సుదీర్ఘ కాలం రాజకీయంగా కొనసాగగలరు. ఇపుడు లోకేష్ మాస్ ఇమేజ్ కోసమే పాదయాత్ర చేపడుతున్నారు అనుకోవాలి. కానీ ఆయన యాత్రకు పెట్టిన పేరుతో క్లాసిక్ టచ్ ఇచ్చేశారు. మరి అటు క్లాస్ ఇటు మాస్ రెండూ ఆయన



ఆశిస్తున్నాడేమో చూడాలి. ఇక పాదయాత్ర చేసేవారు మొత్తం సమాజాన్ని టార్గెట్ చేస్తారు. కానీ లోకేష్ కేవలం యూత్ నే టార్గెట్ చేస్తునారు. యూత్ లీడర్ గా ముందు తాను ఎదిగి దాన్ని పార్టీ విజయానికి అందించి ఆ మీదట ప్రజా నాయకుడిగా మారాలని లోకేష్ ప్లాన్ చేసుకున్నారేమో తెలియదు కానీ యూత్ వాయిస్ అంటూ ఆయన కాలు కదపబోతున్నారు. ఏపీలో వచ్చే ఎన్నికల్లో యువత ప్రభావం చాలా ఉంటుంది. ఇక రాజకీయంగా అగ్ర నేతలలో చూసుకుంటే యూత్ లీడర్ గా లోకేష్ మాత్రమే ఉన్నారు. జగన్ యభై పడిలో పడ్డారు. పవన్ కూడా యాభై ఏళ్ళు దాటేశారు. దాంతో లోకేష్ కి యూత్ వింగ్ లో పోటీ అన్నది లేదు. దాంతో ఆయన తనదైన రాజకీయంతో వారిని మచ్చిక చేసుకుంటే మరో పదేళ్ల పాటు తిరుగులేని లీడర్ గా పునాదులు వేసుకోవచ్చు. అయితే మాస్ అప్పీల్ లోకేష్ కి ఎంత వరకూ లభిస్తుంది అన్నది ఆయన ప్రసంగాలు ఆయన బాడీ లాంగ్వేజ్ బట్టి ఆధారపడి ఉంటుంది. మొత్తానికి లోకేష్ కాలు కదిపితే ఏపీలో ఏమవుతుంది

## వైకుంఠ ఏకాదశికి
# టీటీడీ ఆలయాలు ముస్తాబు

**తిరుమల , డిసెంబర్ 31 (ప్రజామంటలు):**వైకుంఠ ఏకాదశికి టీటీడీ స్థానిక ఆలయాలు ముస్తాబయ్యాయి. జనవరి 2న వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా స్థానిక ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. అన్ని ఆలయాల్లో ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు, రంగవల్లులు తీర్చిదిద్ది వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు కృష్ణస్వామివారిని ముఖమండపంలో అమ్మవారి ఉత్సవరులకు స్నపన తిరుమంజనం వైభవంగా జరుగనున్నది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులను కటాయించనున్నారు. ఈ క్రమంలో ఆలయంలో కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, అష్టదళ పాదపద్మారాధన సేవలను టీటీడీ రద్దు చేసింది. జనవరి 3న ఉదయం 7 నుంచి 9 గంటల వరకు సుదర్శన చక్రత్తాళ్వార్‌కు తిరుమంజనం, చక్రస్నానం జరుగనుంది.

**శ్రీనివాసమంగాపురంలో..**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేకువజామున 12.05 గంటల నుంచి 2 గంట వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించనున్నారు. వేకువజామున 2 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతించనున్నారు. ఈ సందర్భంగా 2న ఆర్జిత కల్యాణోత్సవం రద్దు కానున్నాయి. అదేవిధంగా 3న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 4 నుంచి 6 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు చక్రస్నానం నిర్వహించనున్నారు.

**అప్పలాయగుంటలో..**

అప్పలాయగుంటలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో 2న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువ జామున 3 నుంచి 4 గంటల వరకు తిరుప్పావైతో స్వామివారిని మేల్కొలిపి, ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తారు. ఉదయం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు తిరువీధి ఉత్సవం జరగనుంది. అనంతరం రాత్రి కైంకర్యాలు నిర్వహిస్తారు. 3న ద్వాదశి సందర్భంగా ఉదయం 7 నుంచి 8 గంటల



వరకు స్నపన తిరుమంజనం, చక్రస్నానం నిర్వహించనున్నారు.

**నారాయణవనంలో..**

నారాయణవనంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేకువజామున 2 నుంచి 4 గంటల వరకు తిరుప్పావైతో స్వామివారిని మేల్కొలిపి, ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల వరకు శ్రీవారి గ్రామోత్సవం, ఆస్థానం నిర్వహించనున్నారు. 3న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 8.15 గంటల నుంచి భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పిస్తారు.

**నాగలాపురంలో ..**

నాగలాపురం శ్రీ వేద నారాయణస్వామివారి ఆలయంలో జనవరి 2న వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని వేకువజామున 2 నుంచి 4 గంటల వరకు తిరుపాల్లచ్చితో స్వామివారిని మేల్కొలిపి, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తారు. ఉదయం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. ఉదయం 10 గంటలకు ఉత్సవర్లకు అభిషేకం, సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. అదేవిధంగా తిరుపతిలోని గోవిందరాజస్వామివారి ఆలయం, కోదండరామాలయం, చంద్రగిరిలోని కోదండరామాలయం, కార్వేటినగరంలోని వేణుగోపాలస్వామివారి ఆలయం, పిఠాపురంలోని పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామివారి ఆలయం, కీలపట్ల కోనేటిరాయస్వామివారి ఆలయం, బెంగుళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, అమరావతిలలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఇంద్రకీలాద్రికి
# రూ. 7.50 కోట్లు ఆదాయం

**అమరావతి,డిసెంబర్ 31 (ప్రజామంటలు)** విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై భవాని దీక్షల విరమణ సందర్భంగా ఆలయానికి రూ. 7.50 కోట్లు ఆదాయం వచ్చిందని ఈవో భ్రమరాంబ తెలిపారు. డిసెంబర్ 15 నుంచి 19వ తేదీ వరకు భవాని దీక్షల విరమణ జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం రూ. 100లు,రూ.300 లు, రూ. 500ల టికెట్లను అందుబాటులో ఉంచామని వివరించారు. ఐదు రోజుల పాటు నిర్వహించిన విరమణ సందర్భంగా 5 లక్షల 40 వేల మంది భవానీలు అమ్మవారిని దర్శించుకున్నారని తెలిపారు. 15 లక్షల లడ్డులు అమ్ముడు అయ్యాయని వెల్లడించారు. వచ్చే ఏడాది దసరా, దీక్షలకు పర్మినేట్ హోమ గుండాలు ఏర్పాటు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా వచ్చే ఉత్సవాలకు ముందస్తుగా కొన్ని పనులు పూర్తి చేస్తామని తెలిపారు

## జనవరిలో శ్రీవారి సన్నిధిలో
# జరిగే విశేష పర్వదినాలు ఇవే..

**తిరుమల , డిసెంబర్ 31 (ప్రజామంటలు)** తిరుమల పుణ్యక్షేత్రంలో జనవరి నెలలో జరిగే విశేష పర్వదినాలను టీటీడీ వెల్లడించింది. జనవరి 2 నుంచి 11వ తేదీవరకు వైకుంఠద్వార దర్శనం, జనవరి 2న శ్రీవారి స్వర్ణ రథోత్సవం, 3న స్వామి పుష్కరిణి తీర్థ ముక్కోటి, శ్రీవారి చక్రసాన్నం వైభవంగా జరుపనున్నట్లు తెలిపారు. 7న శ్రీవారి ఆలయంలో ప్రణయకలహ మహోత్సవం, 7 నుంచి 13 వరకు ఆండాళ్ నీరాటోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 16న తిరుమలనంబి సన్నిధికి వేంచేపు, శ్రీ గోదాపరిణయోత్సవం, 28న రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజున తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం వచ్చే టైంస్లాట్ సర్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు కృష్ణతేజ విశ్రాంతి గృహం వద్ద, రూ.300 ల ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు గల భక్తులు ఏటీసీ సర్కిల్ వద్ద, శ్రీవాణి టికెట్లు గల భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2 మెయిన్ గేట్ వద్ద రిపోర్టు చేసేలా ఏర్పాట్లు చేయాలని అదనపు ఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు

### అభిమానులకు పూనకం తెప్పించేలా

# రోర్ ఆఫ్ వీరసింహారెడ్డి మేకింగ్ వీడియో





గోపీచంద్ మలినేని దర్శకత్వంలోనందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న ఫ్యాక్షన్ ఎంటర్ టైనర్ 'వీర సింహారెడ్డి'మూవీని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ ఫ్యాక్షన్ డ్రామాని సంక్రాంతికి జనవరి 12న అత్యంత భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. బాలయ్య డ్యుయెల్ రోల్ లో నటిస్తున్న ఈ మూవీలో శృతిహాసన్ హీరోయిన్ గా నటిస్తోంది. టీజర్ ప్రమోషనల్ కంటెంట్ తో ఇప్పటికే భారీ క్రేజ్ ని సొంతం చేసుకున్న ఈ మూవీ రిలీజ్‌కి సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రయోషన్స్ జోరు పెంచేసింది. ఈ సందర్భంగా లిరికల్ వీడియోలతో హోరెత్తిస్తున్న మేకర్స్ తాజాగా శనివారం 'రోర్ ఆఫ్ వీర సింహారెడ్డి' పేరుతో మేకింగ్ వీడియోని రిలీజ్ చేశారు. సినిమాలోకి కీలక ఘట్టాల చిత్రీకరణ ఏ విధంగా జరిగిందో ఈ వీడియోలో అభిమానులతో పంచుకున్నారు. క్లైమాక్స్‌కి సంబంధించిన పోరాట ఘట్టాలని ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ కంపోజ్ చేసిన తీరు అభిమానులకు రోమాంచిత అనుభూతిని కలిగించడం ఖాయంగా కనిపిస్తోంది. ఇక కీలక ఘట్టాల చిత్రీకరణ కోసం భారీ సెట్ లని నిర్మించారు. కల్యాణ మండపం సీన్ లో బాలయ్య విలన్లకు వార్నింగ్ ఇస్తున్న తీరు ఈ సీన్‌కు తమన్ అందించిన బీజీఎమ్ ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించేలా వుంది. ఈ మూవీకి సంబంధించిన కీలక సెట్ లో బాలయ్య తనయుడు మోక్షజ్ఞ కుమార్తెలు బ్రాహ్మిణి తేజస్విని సందడి చేశారు. బాలయ్యపై చిత్రీకరించిన పలు కీలక ఘట్టాల్లో వరలలక్ష్మీ శరత్ కుమార్ హనీ రోజ్ కూడా పాల్గొంది. అయితే ఈ ఇద్దరూ ఓల్డ్ గెటప్ లలో కనిపించడం గమనార్హం. బాలకృష్ణకు వీరాభిమాని అయిన గోపీచంద్ మలినేని ఈ మూవీని నెక్స్ట్ లెవెల్లో తెరకెక్కించినట్టుగా మేకింగ్ వీడియోతో స్పష్టమవుతోంది. రిషీ పంజాబీ ఛాయాగ్రహణం అందించిన ఈ మూవీలోని ప్రతీ ఫ్రేమ్ భారీ తనంతో నిండిపోయి కనిపించిన తీరు తండ్రిగా తనయుడిగా బాలయ్య నటించిన తీరు సినిమాకు ప్రధాన హైలైట్ గా మారనుంది. ఓల్డ్ గెటప్ లో బాలయ్య సుట్టని ఎగరేస్తూ రజనీ ని తలపించిన తీరు థియేటర్లలో పూనకాలు తెప్పించనుంది. ఇదిలా వుంటే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకని జనవరి 6న ఒంగోలులో భారీ స్థాయిలో నిర్వహించబోతున్నారు. ఇదే వేదిక సాక్షిగా 'వీర సింహారెడ్డి' ట్రైలర్ ని కూడా విడుదల చేయబోతున్నారు. సాయి మాధవ్ బుర్రా పవర్ ఫుల్ డైలాగ్స్ అందించిన ఈ మూవీకి రిషీ పంజాబీ ఫొటోగ్రఫీ తమన్ సంగీతం రామ్ లక్ష్మణ్గ్ ÷ట్స్ అందిస్తున్నారు. దునియా విజయ్ విలన్ గా నటిస్తున్న ఈ మూవీలో వరలక్ష్మీ శరత్ కుమార్ షఫీ హనీ రోజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# మారుతున్న మూవీ ట్రెండ్

మారుతున్న ట్రెండ్‌కి తగ్గట్టు.. కొత్త కథలతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేయడానికి ముందుంటారు కొత్తతరం దర్శకులు. అలాగే ఈ ఏడాది కూడా కొంత మంది కొత్త డైరెక్టర్లు తమ ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్‌ను అందుకున్న వారున్నారు. వారిలో తొలి చిత్రం 'బింబిసార'తో సూపర్ హిట్‌ను తనఖాతాలో వేసుకున్నాడు మల్లిడి వశిష్ట్. కళ్యాణ్ రామ్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రంకోసం వశిష్ట్ ఓ కొత్త లోకాన్ని సృష్టించాడు. అలాగే కంప్లీట్ కామెడీ ఎంట్టంల్గ÷నర్‌గా 'డీజే టిల్లు' తెరకెక్కించిన విమల్ కృష్ణ, హారర్ థ్రిల్లర్ 'మసూద'తో భయపెట్టిన సాయి కిరణ్, 'ఒకే ఒక జీవితం' అంటూ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో శ్రీకార్తిక్ విజయాలు అందుకున్నారు. ఇక వీరితో పాటుగా మరికొంత మంది నూతన దర్శకులు తమ టాలెంట్‌ను ప్రూవ్ చేసుకున్నారు. 'పంచతంత్రం' సినిమాతో హర్ష పులిపాక, 'స్వాతిముత్యం'తో లక్ష్మణ్ కె, సుమ లీడ్ రోల్‌గా 'జయమ్మ పంచాయతీ' తెరకెక్కించిన విజయ్ కుమార్ కలివరపు ఈ ఏడాది దర్శకులుగా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. బాలీవుడ్‌లో ప్రతి సంవత్సరం కొత్త అందాలు పలకరిస్తూనే ఉంటాయి. అలాగే ఈ ఏడాది కూడా పదుల సంఖ్యలో కొత్త హీరోయిన్స్ తెలుగు తెరకు పరిచయం అయ్యారు. వారిలో ముందుగా చెప్పుకోవాల్సిన హీరోయిన్ అలియా భట్. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా పేరున్నా.. 'ఆర్ఆర్ఆర్' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి ఇక్కడా మంచి మార్కులు కొట్టేసింది అలియా. అలాగే బ్రిటిష్ బ్యూటీ ఒలీవియా మోరిస్ కూడా ఈ సినిమాతో పరిచయం అయ్యి సక్సెస్‌ను అందుకుంది. అలాగే రాఘవేంద్రరావు సూపర్ విజన్‌లో వచ్చిన 'పెళ్లి సందడి' చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల.. ఆ సినిమాతో సక్సెస్ అందుకోకపోయినా, బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ మాత్రం దక్కించుకుంది. ఇక మృణాల్ ఠాకూర్ 'సీతారామం'తో మెస్మరైజ్ చేయగా, అనన్య పాండే మాత్రం 'లైగర్'తో నిరాశపరిచింది. వీరితో పాటు కయాదు లోహర్, మిథిలా పార్కర్, గెహ్నా సిప్పి,సంయుక్త మీనన్, రాజిషా విజయన్, సయీ మంజ్రేకర్, ఐశ్వర్య లక్ష్మి టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించారు. ఆర్ఆర్ఆర్' లాంటి భారీ విజయాలను అందుకున్న టాలీవుడ్‌కు భారీ పరాజయాలు కూడా తప్పలేదు. హై ఎక్స్‌పెక్టేషన్స్‌తో విడుదలైన 'రాధేశ్యామ్' బాక్సాఫీస్ దగ్గర ఆ అంచనాలను అందుకోలేక ప్రభాస్‌కు ఫ్లాప్‌ను ఇచ్చింది. చిరంజీవి, రామ్‌చరణ్‌తో కొరటాల శివ తీసిన 'ఆచార్య' కూడా అంతే. ఇక విజయ్ దేవరకొండ హీరోగా పూరి జగన్నాథ్ తీసిన ప్యాన్ ఇండియా మూవీ 'లైగర్' కూడా పరాజయం చవిచూసింది. అలాగే వరుణ్ తేజ్ 'గని', నాగచైతన్య 'థ్యాంక్యూ', గోపీచంద్ 'పక్కా కమర్షియల్', రామ్ 'వారియర్', రవితేజ 'ఖిలాడీ', 'రామారావు ఆన్ డ్యూటీ', నాని 'అంటే సుందరానికీ', నితిన్ 'మాచర్ల నియోజకవర్గం' లాంటి సినిమాలు అంచనాలను అందుకోవడంలో తడబడ్డాయి.



## సినిమాకు పండగనిచ్చిన

# 2022

### ఎప్పుడూ లేనన్ని సినిమాలు విడుదల

### భారీగా కలెక్షన్లు సాధించిన పలు చిత్రాలు

గతేడాదిలో ఊహించని సంఖ్యలో దాదాపు మూడు వందల తెలుగు సినిమాలు విడుదలవ్వడం. హిట్స్ విషయంలోనూ రికార్డు క్రియేట్ చేయడం, థియేటర్లకు జనం మళ్లీ మామూలుగా రావడం 2022 ప్రత్యేకత. కరోనాతో రెండేళ్లుగా చిక్కుల్లో పడిన టాలీవుడ్‌కు గతేడా ఏడాది పెద్ద విజయాలు దక్కాయి. ఈ ఏడాది తెలుగు సినిమాల జర్నీ ఎలా ఉందంటే... ఫిల్మ్ ఇండస్ట్రీలో రెండేళ్లుగా కరోనా ఎఫెక్ట్‌తో సినిమాల సంఖ్య తగ్గినా.. 2022లో మాత్రం ఆ రెండేళ్లకు సరిపడా చిత్రాలు ప్రేక్షకుల ముందుకొచ్చాయి. గతంలో ఎప్పుడూ లేనంత భారీ సంఖ్యలో ఈ ఏడాది సినిమాలు రిలీజ్ అయ్యాయి. డబ్బింగ్‌తో కలిపి ఏకంగా 297 సినిమాలు రిలీజ్ అయ్యి.. ఈ ఏడాది టాలీవుడ్‌లో సరికొత్త రికార్డ్ గా నిలిచిపోయింది. కొవిడ్ భయాలతో డైలమాలో పడ్డ థియేటర్ల వ్యవస్థ గాడిలో పడింది. అలాగే బాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్‌లతో పోలిస్తే.. ఎక్కువగా జనం థియేటర్లకు వచ్చింది కూడా టాలీవుడ్‌లోనే. ఆ రకంగా ఇండియన్ సినిమాకు కొత్త జోష్ నింపింది టాలీవుడ్. మునుపటిలా ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో తెలుగు సినిమా గెలిచింది. ఓవైపు ఓటీటీలో సినిమాలు, వెబ్ సిరీస్‌లు చూస్తూనే, మరోవైపు థియేటర్స్‌లో విడుదలైన చిత్రాలనూ ఆదరించారు. మిగతా ఇండస్ట్రీలతో పోల్చుకుంటే తెలుగు సినిమాలే అన్ని రకాలుగా హిట్ కొట్టాయి. భారీ అంచనాలతో వచ్చి ఊహించని ఫ్లాప్ అందుకున్న సినిమాలు కొన్నైతే.. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ విజయాలను అందుకున్న చిత్రాలు మరికొన్ని. వాటిలో ముందుగా చెప్పుకోవాల్సిన చిత్రం 'డీజే టిల్లు'. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన ఈ మూవీ అందరినీ సర్‌ప్రైజ్ చేస్తూ సూపర్ సక్సెస్ సాధించింది. అలాగే కళ్యాణ్ రామ్ హీరోగా 'బింబిసార'.. దుల్కర్ సల్మాన్, మృణాల్ జంటగా 'సీతారామం', తిరువీర్ హీరోగా 'మసూద' అంచనాలు లేకుండా వచ్చి సంచలన విజయాలు అందుకున్నాయి. ఇక నిఖిల్ హీరోగా చందు మొండేటి తీసిన 'కార్తికేయ 2' ప్యాన్ ఇండియా వైడ్ సక్సెస్ అందుకుని ఆశ్చర్యపరిచింది. అయితే జనవరి టైమ్‌కు కొంత కరోనా కట్టుబాట్లు ఉండడంతో సంక్రాంతికి రావాల్సిన ఆర్ఆర్ఆర్, రాధేశ్యామ్ వాయిదా పడ్డాయి. అయినా ధైర్యం చేసి 'బంగార్రాజు'లుగా వచ్చిన నాగార్జున, నాగచైతన్య సంక్రాంతి సక్సెస్‌ను అందుకున్నారు. ఫిబ్రవరిలో పవన్ కళ్యాణ్ హీరోగా వచ్చిన 'భీమ్లా నాయక్' డీసెంట్ హిట్‌గా నిలిచింది. ఇక ఎన్టీఆర్, రామ్ చరణ్ హీరోలుగా రాజమౌళి తీసిన 'ఆర్ఆర్ఆర్' మూవీ మార్చిలో విడుదలై, వరల్డ్ వైడ్‌గా రూ.1100 కోట్లకు పైగా వసూళ్లతో రికార్డుల మోత మోగించి.. పలు ఇంటర్నేషనల్ అవార్డ్స్ అందుకోవడంతో పాటు ఆస్కార్ రేసులోనూ పోటీపడుతోంది. ఇక 'సర్కారు వారి పాట'తో హీరోగా సక్సెస్ అందుకున్న మహేష్ బాబు.. మరోవైపు అడివి శేష్ హీరోగా 'మేజర్' సినిమాను నిర్మించి నిర్మాతగానూ ప్యాన్ ఇండియా సక్సెస్ కొట్టారు. మరోవైపు వెంకటేష్, వరుణ్‌తేజ్ హీరోలుగా అనిల్ రావిపూడి తీసిన ఫన్ ఫ్రాంచైజీ 'ఎఫ్ 3' మరోసారి కామెడీతో కలెక్షన్స్ రాబట్టింది. చిరంజీవి హీరోగా మోహన్ రాజా తీసిన 'గాడ్ ఫాదర్', సమంత లీడ్ రోల్ చేసిన 'యశోద' చిత్రాలు యావరేజ్‌గా ఆడాయి. 'మేజర్' తర్వాత 'హిట్ 2'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన అడివి శేష్‌కు మరో విజయం లభించింది. ఇక ఈ ఏడాది రవితేజ హీరోగా మూడు సినిమాలు రాగా వాటిలో మూడో చిత్రం 'ధమాకా'కి పాజిటివ్ టాక్ వచ్చింది.






# మహేశ్,రాజమౌళిల కాంబో కోసం ఎదురుచూపు

### ఫారెస్ట్ అడ్వెంచర్ నేపథ్యంలో కథనం

మహేష్ అభిమానులే కాదు, సినీ సెలబ్రిటీల సైతం మహేశ్, రాజమౌళిల కాంబో కోసం ఎంతో ఎగ్జైటింగ్‌గా ఎదురు చూస్తున్నారు. ఎప్పుడెప్పుడు సినిమా సెట్స్‌పైకి వెళ్తుందా అని ప్రేక్షకులు ఎంతో ఆత్రుతతో ఉన్నారు. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వంటి బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా సినిమాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న రాజమౌళి, వెండితెరపై మహేష్‌ను ఎలా చూపిస్తాడో అని క్యూరియాసిటీ అందరిలోనూ మొదలైంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ చిత్రంలో మహేష్ ప్రపంచం మొత్తంచుట్టేసే వాడిగా కనిపించనున్నట్లు జక్కన్న ఇదివరకే వెల్లడించాడు. కథకుడు విజయేంద్ర ప్రసాద్ ఈ సినిమా రియల్ లైఫ్ ఇన్సిడెంట్స్‌ను బేస్ చేసుకొని తెరకెక్కుతుందని, ఇదొక అడ్వెంచర్ చిత్రమని వెల్లడించాడు. కాగా తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో కీలక అప్‌డేట్‌ను ప్రేక్షకులతో పంచుకున్నాడు. ఈ సినిమాను ఫ్రాంచైజీగా డెవలప్ చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ మూవీకి సీక్వెల్స్ వస్తాయిని, ఈ సీక్వెల్స్ కథ మారుతున్నప్పటికీ ప్రధాన పాత్రలు మాత్రం అలాగే ఉంటాయిని వెల్లడించాడు. ప్రస్తుతం మొదటి భాగానికి సంబంధించిన స్క్రిప్ట్ ను పూర్తిచేసే పనిలో ఉన్నట్లు చెప్పాడు. అంతేకాకుండా రాజమౌళి చాలా ఏళ్లుగా ఫారెస్ట్ అడ్వెంచర్ సినిమా తీయాలని అనుకుంటున్నాడని, కానీ ఇప్పటివరకు ఆ ఛాన్స్ రాలేదని చెప్పారు. ఈ సినిమాను రాజమౌళి హై లెవల్లో ప్లాన్ చేస్తున్నాడని చెప్పుకొచ్చాడు. దాంతో ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది. ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించడంతో రాజమౌళి ఈ సినిమాను గ్రాండ్ స్కేల్‌లో తెరకెక్కించాలని నిర్ణయించుకున్నాడట. కే.ఎల్‌నారాయణ ఈ సినిమాను అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మించనున్నాడని సమాచారం. ఈ సినిమాను తెలుగుతో పాటు ఇంగ్లీష్‌లో ఏకకాలంలో తెరకెక్కిస్తారట. ఆ తర్వాత మిగితా భాషల్లో డబ్ చేస్తారట. మహేష్‌కు జోడీగా దీపికా పదుకొనేను ఎంపిక చేయనున్నట్లు సమాచారం.

# హంట్‌తో వస్తోన్న సుధీర్ బాబు

సుధీర్‌బాబు ఇటీవలే నటించిన 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' సినిమా కూడా మొదట పాజిటీవ్ టాక్ తెచ్చుకుంది. కానీ, ఫుల్ రన్‌లో బ్రేక్ ఈవెన్‌ను సాధించలేకపోయింది. ఇక ప్రస్తుతం సుధీర్‌బాబు కమర్షియల్ హిట్ కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నాడు. ఈ క్రమంలో 'హంట్' అనే యాక్షన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యాడు. మహేష్ దర్శకుడిగా పరిచయమవుతూ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం సుధీర్ కెరీర్‌లోనే ఎక్కువ బడ్జెట్‌తో తెరకెక్కుతుందట. ఇప్పటికే చిత్రం నుండి రిలీజ్ అయిన పోస్టర్‌లు, టీజర్ సినిమాపై విపరీతమైన క్యూరియాసిటీని క్రియేట్ చేశాయి. ఇదిలా ఉంటే తాజాగా చిత్రబృందం ఈ సినిమా రిలీజ్ డేట్ ప్రకటించింది. ఈ చిత్రాన్ని రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా ఇటీవలే పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తి చేసుకుంది. హీరో శ్రీకాంత్, తమిళ నటుడు భరత్ కీలకపాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాను భవ్య క్రియేషన్స్ పతాకంపై వి.ఆనంద్ ప్రసాద్ నిర్మిస్తున్నాడు. జిబ్రాన్ సంగీతం అందించిన ఈ సినిమాకు మార్వెల్, జాన్ విక్ వంటి హాలీవుడ్ సినిమాలకు పనిచేసిన రేనాడ్ బ్రయాన్ హంట్ ఈ సినిమాకు స్టంట్స్ కంపోజ్ చేశారు.





# త్వరలోనే పవిత్రతో మూడుముళ్ల బంధం: నరేశ్

సీనియర్ నటుడు నరేష్ నాలుగోపెళ్లికి రెడీ అయ్యాడు. ప్రముఖ నటి పవిత్రతో గత కొంతకాలంగా నరేష్ సహజీవనం చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా నరేష్ సోషల్‌మీడియాలో పవిత్రను త్వరలో పెళ్లి చేసుకోబోతున్నట్లు ప్రకటించాడు. కొత్త సంవత్సరం సందర్భంగా కొత్త జీవితం ప్రారంభిస్తున్నాము.. మీ అందరి ఆశీర్వాదాలు కావాలంటూ ఓ వీడియోను పోస్ట్ చేశాడు. ఆ వీడియోలో నరేష్, పవిత్ర కేక్ కట్ చేస్తూ ఒకరికి ఒకరు తినిపించుకుంటూ ముద్దు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ప్రస్తుతం నరేష్ వరుస సినిమాలతో బిజీ బిజీగా గడుతుపుతున్నాడు. పవిత్ర కూడా అడప దడపా సినిమాల్లో కనిపిస్తుంది. గత కొన్ని రోజులుగా నరేశ్, పవిత్రా లోకేశ్ వ్యవహారం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారని అప్పట్లో వార్తలు రావడం పెద్ద దుమారం లేపింది. మైసూర్‌లోని ఓ హోటల్‌లో ఇద్దరూ కలిసి ఉండగా.. నరేశ్ మాజీ భార్య రమ్య రఘుపతి వారిని పట్టుకున్న వీడియో కూడా వైరల్‌గా మారింది. కాగా ఈ వార్తలపై ఇటీవలే పవిత్ర స్పందించి తామింకా పెళ్ళి చేసుకోలేదని, లివింగ్ రిలేషన్‌లో ఉన్నామని తెలిపింది. అంతేకాకుండా వీళ్ల బంధానికి కృష్ణ ఫ్యామిలీ నుండి ఆమోదం ఉన్నట్లు తెలిపింది. నరేష్‌కి మూడో భార్యతో విడాకులు కాలేదు. అందువలనే పెళ్లి గురించి ఆలోచిస్తున్నాం అంటూ చెప్పింది.

# తల్లి కాబోతున్న నటి పూర్ణ

మలయాళ నటి పూర్ణ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. ఆమె అసలు పేరు షమ్న ఖాసిమ్. తెలుగులో 'శ్రీ మహాలక్ష్మి', 'అవును', సీమ టపాకాయ్', 'అఖండ' వంటి చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించింది. కేవలం వెండితెరపైనే కాదు.. బుల్లితెరపై కూడా పలు షోలకు న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తోంది. తాజాగా పూర్ణ.. అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలో తల్లి కాబోతున్నట్లు స్వయంగా ప్రకటించింది. ఈ శుభ సందర్భాన్ని పూర్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి సెలబ్రేట్ చేసుకుంది. కేక్ కట్ చేసి సంతోషంగా గడిపింది.



ఇందుకు సంబంధించిన వీడియోను తన యూట్యూబ్ ఛానల్ ద్వారా అభిమానులతో పంచుకుంది. ఇది చూసిన ఫ్యాన్స్ పూర్ణ దంపతులకు శు భాకాంక్షలు తెలుపుతూ కామెంట్లు పెడుతున్నారు. పూర్ణ.. దుబాయ్‌కి చెందిన వ్యాపారవేత్త షనీద్ అసిఫ్ ఆలీని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది అక్టోబర్ 24న దుబాయ్‌లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో వీరి వివాహం ఘనంగా జరిగింది. వివాహానికి సంబంధించిన ఫొటోలు అప్పట్లో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com